ఈనాడు
జోగులాంబ గద్వాల

మంగళవారం 29 ఆగస్టు 2017 | 16 పేజీలు

వైద్యం అందక మా అన్న చనిపోయాడు

గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందడంలో ఆలస్యం కావడంతోనే మా అన్న పెద్ద జిట్టన్న మాకు కాకుండా



పోయాడు. ఛాతినొప్పితో బాధపడుతున్న వ్యక్తిని జిల్లా కేంద్రం ఆసుపత్రికి తీసుకువస్తే సకాలంలో వైద్యులు అందుబాటులో లేరు. వైద్యులను పిలిపించాల్సి రావటం వల్ల వారు వచ్చేలోగా పరిస్థితి మిషమిస్తోంది. మాలాంటి పరిస్థితి మరో కుటుంబానికి రాకుండా అన్ని రకాల వైద్యులను అందుబాటులో ఉంచాలి.

- చిన్న జిట్టన్న, ఎల్కూరు(మల్దకల్)

కాన్పు కోసం అప్పు చేయాల్సి వచ్చింది..

మాది నిరుపేద చేనేత కార్మిక కుటుంబం. నేను పురిటి నొప్పులతో గత నెల 26న గట్టు ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లా. బిడ్డ అడ్డం తిరిగిందంటూ అక్కడి సిబ్బంది గద్వాల ఆస్పత్రికి వెళ్లమన్నారు. అక్కడికి వెళ్లాను. చికిత్స ప్రారంభించిన కొన్ని గంటల తర్వాత కాన్పు కష్టంగా ఉంది.. కర్నూలు వెళ్లమని పంపించారు. చేతిలో చిల్లి గవ్వ లేదు. నా భర్త అప్పటికప్పుడు అప్పు చేసి కర్నూలుకు తీసుకెళ్లారు.



అక్కడి ఓ ప్రైవేటు ఆస్పత్రిలో కాన్పు చేయించుకుని ఇంటికి తిరిగి వచ్చా. ప్రభుత్వం ద్వారా అందే కేసీఆర్ కిట్, రూ. 10వేల సాయం అందకుండాపోయింది. కాన్పు కోసం రూ. 20వేల అప్పు చేయాల్సి వచ్చింది. రూ. 30వేల వరకు నష్టపోయాను. వైద్యం అందక నేను పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావు.

- పద్మ, గొర్లఖాన్‌దొడ్డి(గట్టు)



గద్వాలలోని జిల్లా కేంద్ర ఆసుపత్రి

కర్నూలుకు వెళ్లండమ్మా!

గద్వాలలో జిల్లా ఆసుపత్రి తీరు ఇదే

నిండు గర్భిణులకు అందని అత్యవసర వైద్యం

ఉదయం పూట వస్తేనే శస్త్రచికిత్సలు

ప్రమాద బాధితులకు పొరుగు దవాఖానే దిక్కు

సిబ్బంది, వసతుల్లేక పోతున్న ప్రాణాలు

జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ).. ఏంటీ.. అలాంటిది ఉండదే అనుకుంటున్నారా.. గద్వాలలో ఉన్నది అదే. పేరుకు 24 గంటలు ఆసుపత్రి అయినా అత్యవసర సేవలు మచ్చుకైనా కన్పించవు.. మధ్యాహ్నం వరకే వైద్యులు ఉంటారు. మధ్యాహ్నం నుంచి మరుసటి రోజు ఉదయం వరకు డ్యూటీ డాక్టరే దిక్కు. సాధారణ కాన్పు అయ్యే అవకాశం ఉంటేనే గర్భిణులను చేర్చుకుంటున్నారు. మధ్యాహ్నం తర్వాత గర్భిణి వస్తే.. కర్నూలుకు వెళ్లండి.. లేదంటే ఇక్కడ మరుసటి రోజు ఉదయం వరకు ఎలాంటి శస్త్రచికిత్సలు చేసే అవకాశం లేదని అక్కడ ఉన్న సిబ్బంది ఉచిత సలహా ఇస్తారు. ఇప్పుడు చెప్పండి గద్వాలలో ఉన్నది జిల్లా ఆసుపత్రి అనగలమా.. పీహెచ్‌సీ కంటే ఎందులోనూ ఎక్కువ కాదు. ఇలా ఇక్కడ తగినన్ని సౌకర్యాలు లేకపోవటం, వైద్యుల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కూడా కోల్పోవాల్సి వస్తోంది.

న్యూస్‌టుడే, గద్వాల కలెక్టరేట్

గద్వాల కేంద్రంగా జిల్లా ఏర్పాటైనా ఒరిగింది శూన్యం. కనీసం వైద్యసేవల తీరైనా మారకపోవటం తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్యం అందుతుందని, పండంటి బిడ్డ పుడుతుందనే నమ్మకంతో వచ్చే పేదలకు ఇక్కడ ప్రథమ చికిత్స మాత్రమే అందుతోంది. అత్యవసర వైద్యం అవసరమైతే పరిపాటిగా మారిన ఓ ఉచిత సలహా అందుతుంది. అదే ఇప్పుడు వైద్యులు ఉండరు.. కర్నూలుకు వెళ్లండి..

ఆసుపత్రిలో 24 గంటల పాటు అత్యవసర వైద్యం అందించే ఏర్పాట్లను చేయకపోవడమే ఇందుకు దారితీస్తోంది.

శస్త్రచికిత్సలు చేయాలంటే మత్తు డాకర్లు కనీసం ఇద్దరు ఉండాలి. ప్రస్తుతం ఒకరే ఉన్నారు. అదీ ఉద్యోగ విరమణ పొంది తాత్కాలిక పద్ధతిపై ఒకపూట సేవలను అందిస్తున్న వైద్యుడు. దీనికితోడు ప్రసూతి గది, ఆపరేషన్ థియేటర్లలో 24 గంటల పాటు సేవలు అందించేంత మంది సిబ్బంది లేరు. వీటికితోడు సీటీ స్కానింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేయలేదు. ఇన్ని సమస్యలు ఉండడంతో ఒక పూట మాత్రమే.. అందులోనూ సాధారణ శస్త్రచికిత్సలు, కడుపు కోత కాన్పులు మాత్రమే చేయగలుగుతున్నారు. ప్రమాదంలో కాళ్లు చేతులు విరిగినా, స్కానింగ్ చేయాల్సి వచ్చినా వారికి ప్రథమ చికిత్స అందించి కర్నూలు ఆసుపత్రి వెళ్లమని రాసిస్తారు.

ఏర్పాటుకాని అత్యవసర విభాగం : జోగులాంబ గద్వాల జిల్లాగా ఏర్పడక ముందు పాత జిల్లా కేంద్రం

..మిగతా 3లో



నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో ఊటనీరు చేరిన ప్రాంతం

నెట్టెంపాడుకు మరో ఆటంకం

ధరూర్ కథనం 3లో..



పంప్‌హౌస్ వద్ద ఈఎన్‌సీతో సీఈ ఖగేందర్, ఎంపీపీ సుభాన్



సోనా వరిసాగు.. కనుమరుగు

6లో..

స్వామి

వారధి కష్టాలు తీరవేమీ..?

ఏళ్లుగా పూర్తికాని నాగులదిన్నె వంతెన నిర్మాణం

మంత్రాలయం, ఉరుకుందస్వామి సన్నిధికి ఇదే దారి

చుట్టూ తిరగాల్సి రావటంతో భక్తులకు ఇబ్బందులు

న్యూస్‌టుడే, అయిజ

ఇదిగో.. అదిగో అంటూ ఊరించి.. ఊరించి చివరకు ఉసూరుమనిపించారు. ఏడాది కిందటే పూర్తికావాల్సిన నాగులదిన్నె వంతెనలో ఎలాంటి పురోగతి లేదు.. ఇది భక్తులకు కూడా ఇబ్బంది మారింది. మంత్రాలయం రాఘవేంద్రస్వామి, ఉరుకుంద స్వామి సన్నిధికి వెళ్లాలంటే నాగులదిన్నె వంతెనే మార్గం. కానీ వంతెన పూర్తి కాక కర్నూలు జిల్లా మాధవరం వంతెన, సుంకేసుల వంతెనపై గుండా చుట్టూ తిరిగి ప్రయాణించాల్సి వచ్చింది. శ్రావణంలో అయితే జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన లక్షలాది మంది భక్తులు ఇబ్బందులు పడ్డారు. ఏటిగడ్డ ప్రాంతంలోని గ్రామాల వారు కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొన్నారు. వారంతా నాగులదిన్నె వంతెన నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసి తమ కష్టాలు తీర్చాలని దేవుళ్లను వేడుకుంటున్నారు.

తుంగభద్ర నదిపై వంతెన దగ్గర వేసిన తాత్కాలిక మట్టి రహదారి చిన్నపాటి చినుకులకే చిత్తడిగా మారి గుంతలమయం అవుతోంది. ఒక కి.మీ. రహదారిపై ప్రయాణించడానికి వాహనాలకు అరగంట సమయం పడుతోందంటే ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అదీ ప్రయాణికులకు కిందకు దింపి ఖాళీ వాహనాన్ని తీసుకెళ్లటానికే ఇంత సమయం పట్టాల్సి వస్తోంది. ప్రయాణికులంతా కి.మీ. దూరం బురదలో కాలినడకన వెళ్లాల్సిందే. జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల నుంచి కర్నూలు జిల్లాలోని మంత్రాలయం, ఆదోని లక్ష్మమ్మ అవ్వ, ఉరుకుంద ఈరన్న స్వామి, కసాపురం ఆంజనేయస్వామి, కర్ణాటకలోని పంచముఖి ఆంజనేయస్వామి తదితర ఆలయాలకు ఏటా భక్తులు వెళ్లడం ఆనవాయితీ. గద్వాల డిపో అధికారులు భక్తుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. అలాగే కర్నూలు జిల్లా భక్తులు జగులాంబ గద్వాల జిల్లాలోని

..మిగతా 3లో



వంతెన లేక నదిలోని మట్టిరోడ్డుపై మూట మోసుకుని వెళ్తున్న దృశ్యం

9న జాతీయ లోక్ అదాలత్

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు సెప్టెంబరు 9న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెంకటకృష్ణయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారులందరు జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యాలయానికి వచ్చి కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

EENADU CLASSIFIEDS

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



EENADU KODANGAL-8008533188

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

BUSINESS SERVICES

BUSINESS OFFER

పట్టణ, మండల కేంద్రాలలో గల (T) meeseva TS Online, SBI, Counters, Internet cafe లలో మొ॥లగు online సేవలు అందించే కేంద్రాలలో GST SUVIDHA KENDRA లను ప్రారంభించి అదనపు ఆదాయాన్ని ప్రారంభించండి. Cell 9666282900, MBNR.



FURNITURE& FURNISHING

టేకు దూలాలు సైజ్ కట్టెలు:, పాత ఇల్లు కూలగొట్టబడి తీసిన టేకు దూలాలు 20 కట్టెలు వంద వరకు, మరియు పాత బండలు అమ్మబడును. కావాల్సిన వారు సంప్ర: 9052220363.

HEALTH CARE

HEARING AIDS

వినికిడి మిషన్లు, స్పీచ్‌థెరపి మీ వినికిడి శాతానికి తగిన డిజిటల్, ఒరిజినల్ మిషన్లు కంపెనీ ధరలకు లభించును. మహబూబ్‌నగర్, శెట్టి కాంపెక్స్ ఎదురుగా ✆ 9676804819.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ప్రముఖ జ్యోతిష్యులు గుంటూరు శర్మ గారిచే ఉద్యోగ, వివాహ, సంతాన, ఆర్థిక సమస్యలకు మీ ఇంటివద్దే పరిష్కారం. సమస్య ఉన్నవారికే మాత్రమే. సంప్ర॥ 96188 53326.

REAL ESTATE

LAND FOR SALE

9.8 Acres of clear Deed land available in Mahabubnagar main town, Less than 0.5 KM from Collector's office. 60' feet wide road with East facing entrance.2 Acres of slot also can be considered for intersted Parties. Direct Accessibility form main road from East. Cont. 9848636131, 9848623513.Email. tirupatirao.63@gmail.com

0.29 Acres/1400 yards of land available in Mahabubnagar Main Town, less than 0.5 KM form Collectors's Office. 60' feet wide road with East facing entrance. Cont. 9848636131, 9848623513, Email: tirupatirao.63@gmail.com.

3.22 Acres of totally fenced land in Mahabubnagar to Hyderabad Highway (NH167), which is 400mtrs away from main Road at Appannapally/MBNR town. ✆9848623513.

44.37 Acres of Nala converted land in Makthal to Raichur Highway, Which is 10KM's away from Makthal town. ✆9848623513.

0.67 Acres/3400 Yards of land available in Mahabubnagar Main town, Less than 0.5 KM from Collector's office, 60' feet wide road with East facing Entrance, Cont. 9848636131, 9848623513. Email. tirupatirao.63@gmail.com

వనపర్తి జిల్లా, వీపనగండ్ల మం, కల్వరాల గ్రామంలో మామిడి. మోసంబి, సపోట తోటలు మరియు 6ఎ.తరిపొలము మొత్తము 22ఎ. 2బావులు, బోరు మరియు భీమ కెనాల్‌తో సమృద్ధికరమైన నీరు కలిగిన భూమి అమ్మకమునకు కలదు. ఆసక్తి గలవారు సంప్ర॥ ఫోన్: 8008771188.

JOBS

Wanted for Fast Growing Maharashtra based organic Agro Chemicals company needs Dynamic candidates for Marketing Products in Andhrapradesh Post: Area Manager, Sales Officer, Sales Representative Qualification: Agri Diploma or B.Sc. Agri with Experience. Contact: 9689908436 Email: kploffice@gmail.com web site: www.krushitek.com

ప్రముఖ Ltd. కం॥లో పనిచేయుటకు IT ఆల్‌ట్రేడ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం + భో. ఫ్రీ. జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th - ఆపైన. సంప్ర॥ 9866192534.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

జీతం: 8000-15000 వరకు ఉచితవసతి భోజనం చదువున్న లేకున్న ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి స్త్రీ/పులకు నర్సింగ్‌కేర్ జాబ్ చూపించబడును. 9966310431/ 9010137634.

S.K.V.R కంపెనీలకు BSC కెమిస్ట్రీ, ITI ఆల్‌ట్రేడ్స్ హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥వైజర్స్ కావలెను. జీతం: 10,000/- to 17,000/- PM రూం+మీల్స్ సౌకర్యం. ✆ 9705549598/ 9553633437.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

హేచరీస్ & బ్రీడింగ్ పౌల్ట్రి ఫామ్‌లో పనిచేయుటకు 2-3 Exp. సూపర్‌వైజర్‌లు కావలెను. Ph: 040-66629542, 9948094902

ప్రముఖ కం॥లో సూ॥వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + భో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

ఇఫ్‌కో టోకియో జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ యందు మహబూబ్‌నగర్ ఏరియాలలో పనిచేయుటకు, మార్కెటింగ్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98481 82135, 80741 44324.

కొత్తకోట 7 హిల్స్ హోండా బైక్ షోరూం నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటీవ్‌లు, మెకానిక్‌లు, వాషింగ్ బాయ్స్ కావలెను. ఆకర్షనీయమైన జీతం ఇవ్వబడును. 9949158126, 9848919676.

ఆఫీస్ బాయ్ వెంటనే కావలెను. ఆకర్షనీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: నలంద ఆటోస్టాండ్ దగ్గర, మహబూబ్‌నగర్. Cont. 9949765396, 9700783283

7th, 10th, ఇంటర్ (P/F) చదివిన స్త్రీ॥పు॥ లకు మా కంపెనిలో శిక్షణ & ఉద్యోగాలు రూంఫ్రీ, బైక్ కలదు. ఫీజులేదు. Cell: 9866513665, 8008456578.

మీ జిల్లా మండలాల్లో ఉద్యోగం కొరకు 10th, Inter, Deg, ITI (స్త్రీ/పు) కావలెను. జీ: 8-10 వేలు.మీ ఫోన్/పోస్టల్ అడ్రస్ SMS చేయండి. శార్వాణిగ్రూప్స్, wgl.8008950772.

మీజిల్లాలోని కంపెనీలలో వర్కు చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

పార్ట్ / ఫుల్‌టైం (ఇంట్లో ఉంటూ) MLM కంపెనీకి వర్క్‌చేస్తూ వారం వారం అధిక ఆదాయం (నిరుద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు) ✆ 7799899869, 8142004925.

అనుభవం గల ల్యాబ్ టెక్నిషియన్స్ స్టాఫ్‌నర్స్, ఫార్మసిస్ట్, ఆయమ్మలు 24గం॥లు పనిచేయుటకు కావలెను. సాయిరత్న హాస్పిటల్, క్రొత్తబస్టాండ్, వనపర్తి. ✆ 08545-233311.

ప్రైవేట్ LTD కం॥లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, ఆఫీస్ బాయ్స్, ఇన్‌చార్జ్, హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. జీ: 15800/- OTతో అదనం. రూం+ భోజనం ఫ్రీ. Q: 5th - డిగ్రీ. సంప్ర: 8125286478, 7842422290.

Good day's (TM) Marketing నందు పనిచేయుటకు బాయ్స్ & గర్ల్స్ కావలెను. Salary+TA & DA ఇవ్వబడును. అర్హత: 10th ఆపైన 18సం॥లపైన వారు సంప్ర॥ (Opp) DEO Office, MBNR. ✆ 9985864070.

FACULTY / TEACHERS

Wanted Teachers III to V E/M. English and EVS. VIII to X T/M Physics and Maths Dayananda Vidyamandir High School, Brahmanawadi, MBNR. 9441301865.

Wanted Lady Teachers to teach Nur-7th E/M All subjects. & experienced Clerk, 1 Mother teacher, Sri Harsha Vidyanikethan, Goud's Colony, I Town, Mbnr. 9700571428, 9154693938.

COLOUR AD
5 Lines - Rs. 230/-
Extra Line - Rs. 45/-
BLACK & WHITE AD
5 Lines - Rs. 195/-
Extra Line - Rs. 40/-
(GST Extra)
CONTACT
9652885847

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలి

మంత్రి జూపల్లి కృష్ణారావు


మొక్కకు నీరు పోస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

చిన్నంబావి, న్యూస్‌టుడే : ప్రతి గ్రామంలో 40వేల మొక్కలు నాటి హరితహార లక్ష్యాన్ని పూర్తి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం నాడు మండల పరిధిలోని వెలగొండ, దగడపల్లి, పెద్దదగడ, లక్ష్మిపల్లి గ్రామాలలో హరితహారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హరితహార కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని తెలియజేశారు. అక్టోబర్ 31 నాటికి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని అందిస్తామని తెలిపారు. వెలగొండ పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం నాణ్యంగా లేవని సన్న బియ్యం బదులు లావు బియ్యాన్ని సరఫరా చేస్తున్నారని ఉపాధ్యాయులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలకు నూతన భవనాలను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. లక్ష్మిపల్లి గ్రామానికి బీటి రోడ్డును మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాంచంద్రారెడ్డి, జిల్లా అటవిశాఖాధికారి ప్రకాష్, సెక్షన్ ఆఫీసర్ రాజశేఖర్, ఎంపీడీవో అఫ్జలుద్దీన్, ఏపీవో అక్తరున్నీసా బేగం, సర్పంచులు ఖాదర్ యాదవ్, బీచుపల్లి యాదవ్, ప్రమీల జడ్పీటీసీ మాజీ సభ్యులు కృష్ణప్రసాద్, తెరాస నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి..

పెద్దకొత్తపలి : హరితహారం కార్యక్రమం క్రింద మొక్కల పెంపకానికి తమ ప్రభుత్వం అధికప్రాధాన్యత ఇస్తోందని గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం మండలంలోని కల్వకోలు, సాతాపూర్‌లో హరితహారం క్రింద మొక్కలు నాటారు. ఈసందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీడీవో విజయకుమార్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాకు ప్రభుత్వమే వెన్నుపోటుదారు

మహాధర్నాలో కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, వేదికపై మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి తదితరులు

కల్వకుర్తి, న్యూస్‌టుడే : ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలకు ప్రభుత్వమే ప్రధాన వెన్నుపోటుదారు అని, ఇక్కడి ప్రాంత ప్రజలు, రైతులకు తాగు, సాగు నీరు రాకుండా ఎన్నో కుట్రలు పన్నుతోందని కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం అఖిల పక్షం, పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో సాగునీటి కోసం కల్వకుర్తిలో రైతులు, మహిళలతో కలిసి పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందని విరుచుకుపడ్డారు. ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులపై వివక్ష చూపడమే కాకుండా భూములను కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం చెల్లించటంలోనూ అన్యాయం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా చూడాల్సిన ప్రభుత్వం ఉత్తర తెలంగాణను ఓ విధంగా దక్షిణ తెలంగాణను మరో విధంగా చూడటంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. కేఎల్ఐ ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేయకపోవడానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేఎల్ఐ పంపు హౌజ్‌వద్దనే పాలమూరు పంపులను ఏర్పాటు చేయటం వల్లా కేఎల్ఐ ప్రాజెక్టుకే ముప్పు ఉందని నిపుణులు మొత్తుకొన్నా కమీషన్లకు ఆశపడి ప్రణాళికను మార్చడం విడ్డూరమన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఒంటెద్దు పోకడలు, వ్యతిరేక విధానాలను ఉద్యమాలతోనే తిప్పికొట్టాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి మాట్లాడుతూ పాలమూరు ప్రాజెక్టు నుంచి నార్లాపూర్‌కు నీరు తరలించే ప్రయత్నాన్ని అడ్డుకోవటానికి ప్రజలు, రైతులు సిద్ధం కావాలని కోరారు. ఐకమత్యంతోనే ప్రభుత్వం మెడలను వంచగలుతామన్నారు. అనంతరం ఆర్డీవో రాజేష్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక జిల్లా అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, తెదేపా నియోజకవర్గ కన్వీనర్ బాలస్వామిగౌడ్, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు ఆంజనేయులు, పరశురాములు, జంగయ్య, రాజేందర్, రమేష్, గంగాధర్, జగన్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలవనరుల పెంపునకు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బారావు

పాలమూరు, న్యూస్‌టుడే : జిల్లాలో భూగర్భ జల వనరుల పెంపునకు అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలని రాష్ట్ర భూగర్భ జలవనరుల బోర్డు సంచాలకులు సుబ్బారావు తెలిపారు. సోమవారం డ్వామా కార్యాలయంలో భూగర్భ జల వనరుల పెంపుపై ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అయిదేళ్లకు ఒకసారి పాలమూరు జిల్లాలో కరవు పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువ మంది రైతులు వ్యవసాయం చేయడానికి బోరు బావులు, వర్షం పైనే ఆధారపడి పంటలు వేసుకుంటున్నారని తెలిపారు. రైతులు వేసిన పంటలకు సరిపడా భూగర్భ జలం లేక పంటలు ఎండిపోయి రైతులకు నష్టాలు వస్తున్నాయని చెప్పారు. ఉపాధి హామీ నుంచి వాటర్‌షెడ్ల ద్వారా కురిసిన వర్షం నీటిని నిల్వ చేసుకోవడానికి చెక్ డ్యాంలు కట్టుకోవాలన్నారు. అందుకు అనువుగా ఉండే ప్రాంతాన్ని ఎంపిక చేసుకోవాలన్నారు. రైతులు తక్కువ నీటితో పండించే పంటలు సాగు చేయాలన్నారు. అందుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా భూగర్భ జల వనరుల అధికారులకు, వాటర్ షెడ్ సిబ్బందికి, వ్యవసాయ, ఉద్యానవన, ఆర్‌డబ్ల్యూఎస్, మైనింగ్, తదితర సిబ్బందికి, అధికారులకు తెలంగాణ భూగర్భ జల వనరుల రాష్ట్ర బోర్డు సీనియర్ శాస్త్రవేత డాక్టర్ పండిత్ మధునూరే సలహాలను, సూచనలను అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర భూగర్భ జలవనరుల బోర్డు సభ్యుడు పీఎస్ రావు, డీఆర్‌డీవో జగదీశ్వర్‌రెడ్డి, భూగర్భ జలవనరుల శాఖ జిల్లా సహాయ సంచాలకులు రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగమేళ

తెలంగాణ రైతాంగానికి నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తున్న ప్రముఖ ఫర్టిలైజర్ కంపెని యందు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ,యువకులు కావలెను.
అర్హత : ఇంటర్, డిగ్రీ మరియు B.Tech
జీతం : 7500/- నుండి 12000/- ల వరకు + TA, DA Incentives
ఇంటర్వ్యూ తేది: 30-8-2017 గద్వాల, మహబూబ్‌నగర్
31-8-2017 వనపర్తి, నాగర్‌కర్నూల్
సెల్: 9666100349, 9603411835, 9963177056

నెట్టెంపాడుకు మరో ఆటంకం



పంప్‌హౌస్ వద్ద తాజా పరిస్థితిపై సాగునీటి శాఖ అధికారులతో మాట్లాడుతున్న జోగులాంబ గద్వాల కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ

- పంప్‌హౌస్‌లోకి భారీగా చేరిన ఊటనీరు
- సాంకేతిక సమస్యలతో పనిచేయని డీవాటరింగ్ మోటార్లు
- ప్రస్తుతం 14.5 మీటర్ల మేర చేరిన నీటి నిల్వ
- మూడు అడుగులు పెరిగితే మోటార్లు మునిగే ప్రమాదం
- నష్ట నివారణ చర్యలు ముమ్మరం చేసిన అధికారులు

ఇప్పటికే జూరాల జలాశయానికి వరద నీరు రాక అంతంత మాత్రంగా నడుస్తున్న నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి మరో ఆటంకం కలిగింది. నెట్టెంపాడు ఎత్తిపోతల స్టేజ్-I పంప్‌హౌస్‌లోకి సాంకేతిక సమస్యల వల్ల ఊటనీరు చేరటంతో డీవాటరింగ్ పంపులు మునిగాయి. ప్రస్తుతం 14 మీటర్ల మేర ఉన్న ఊటనీటి మట్టం ఎత్తిపోతల పథకంలో మోటార్ల దిగువ వరకు చేరింది. మరో మూడు అడుగుల మేర పెరిగితే నెట్టెంపాడు స్టేజ్-I పంప్‌లతో పాటు మోటార్లు నీటి మునిగి తీవ్రనష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.

- న్యూస్‌టుడే, ధరూర్

ప్రస్తుతం పంప్‌హౌస్‌లో చేరిన ఊటనీటిని బయటకు తోడిపోయటం కోసం గతంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం వద్ద పంప్‌లు నీట మునిగిన సమయంలో తెప్పించిన పంప్‌లను ఇక్కడకు తీసుకొచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం నెట్టెంపాడు మోటార్లకు ఎలాంటి ప్రమాదం లేదని, డీవాటరింగ్ పంప్‌లు, మోటార్లు మాత్రం నీటి మునిగాయని అధికారులు చెబుతున్నారు. పంప్‌హౌస్‌లో చేరిన ఊటనీటిని మొత్తం తోడిపోస్తే గానీ సమస్య ఏంటో పూర్తిగా తెలిసే అవకాశం లేదని అధికారులు పేర్కొంటున్నారు.

సెన్సార్ వ్యవస్థ వైఫల్యంతోనేనా.. ? : నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో మొత్తం నాలుగు పంప్‌లు, మోటార్లు ఉండగా వాటిలో మూడు నీటి ఎత్తిపోతల కోసం, ఒక పంప్‌ను అత్యవసర సమయంలో వినియోగిస్తారు. ప్రస్తుతం పంప్‌హౌస్‌లో ఊటనీటిని తొడిపోయటం కోసం 750 హెచ్‌పీ మోటార్లను అమర్చారు. వాటికి సెన్సార్ సిస్టమ్ ద్వారా నడిచేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఊటనీటిని వాటికవే ఎప్పటికప్పుడు ఎత్తిపోస్తాయి. సాంకేతిక సమస్యల వల్ల రెండు రోజులుగా సెన్సార్ వ్యవస్థ పనిచేయకనే ఊటనీరు గంట గంటకు పెరిగి పెద్ద ఎత్తున పంప్‌హౌస్‌లోకి చేరినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఎత్తిపోతల మోటార్లు 298.5 అడుగుల ఎత్తున ఉండగా, 290.5 అడుగుల ఎత్తులో డీవాటరింగ్ పంప్‌లు ఉన్నాయి. ప్రస్తుతం ఊటనీరు 295.5 మీటర్ల వరకు చేరింది. మరో మూడు అడుగుల ఎత్తుకు ఊటనీరు చేరితే పంప్‌లు ప్రధాన ఎత్తిపోతల మోటార్లలోకి చేరే ప్రమాదముంది. అంతలోపే అదనంగా డీవాటరింగ్ మోటార్లను అమర్చి నీటిని తోడిపోయాలి. పంప్‌హౌస్‌లో ప్రతి గంటకు రెండు నుంచి మూడు ఇంచుల మేర ఊటనీరు పెరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. సిబ్బంది అప్రమత్తమై ఆదివారం రాత్రి ఉన్నత స్థాయి సాగు నీటిశాఖ అధికారులకు సమస్యను వివరించారు. లేకపోతే పంప్‌లు నీట మునిగిపోయేవి.

ప్రధాన మోటార్లకు ప్రమాదం లేదు

సమస్య తక్షణం గుర్తించటం వల్ల పెద్ద ప్రమాదమే తప్పింది. లేకుంటే పూర్తిగా పంప్‌లు, మోటార్లు నీట మునిగిపోయేవి. ప్రస్తుతం జూరాలలో కూడా తిరుగు జలాలు 318.45 మీటర్ల గరిష్ఠ స్థాయిలో లేకపోవటం వల్ల పంప్‌హౌస్‌లోకి నీటి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. ప్రమాదమేమి ఉండదు. కాకపోతే పెద్దఎత్తున చేరిన ఊటనీటిని తోడిపోయటానికి నాలుగైదు రోజులు పడుతుంది. తర్వాత డీవాటరింగ్ మోటార్లను మొత్తం విప్పి సాంకేతిక పరీక్షలు చేసి మళ్లీ బిగించాల్సి ఉంటుంది. అది కాస్త ఆలస్యమవుతుంది. అంతవరకు పంపింగ్ కేంద్రంలో పంపింగ్ కూడా ఇబ్బందిగా ఉంటుంది. వేగవంతంగా చర్యలు తీసుకొని నీటి పంపింగ్‌కు ఇబ్బంది లేకుండా చూస్తాం

- ఖగేందర్, పాలమూరు ప్రాజెక్టుల సీఈ



రాత్రి 9 గంటల ప్రాంతంలో పంప్‌హౌస్‌లో అదనపు మోటార్లు అమర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్న ఇంజినీరింగ్ సిబ్బంది

ఉన్నతాధికారుల పరిశీలన

విషయం భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావుకు తెలియటంతో హైదరాబాద్ నుంచి హుటాహుటిన మంత్రి ఓఎస్‌డీ దేశ్‌పాండే, ఈఎన్‌సీ మురళీధర్, సీఈ ఖగేందర్, జిల్లా కల్టెకర్ రజత్‌కుమార్ సైనీ గుడ్డెందొడ్డి పంపింగ్ కేంద్రం వద్దకు చేరుకుని పరిస్థితిపై సమీక్షించారు. మంత్రి ఓఎస్‌డీ ఎప్పటికప్పుడు మంత్రితో మాట్లాడుతూ పరిస్థితిని వివరించారు. సోమవారం అర్ధరాత్రి నుంచి డీవాటరింగ్ మోటార్లను అమర్చి ఊటనీటిని బయటకు తొడిపోసేందుకు చర్యలు వేగవంతం చేసినట్లు సాగు నీటి శాఖ అధికారులు తెలిపారు. తెరాస గద్వాల నియోజకవర్గ బాధ్యుడు కృష్ణమోహన్‌రెడ్డి పార్టీ ప్రజాప్రతినిధులను పంప్‌హౌస్‌కు వద్దకు పంపించి అధికారులకు సహకరించాల్సిందిగా సూచించటంతో ఎంపీపీ సుభాన్ తదితరులు అక్కడికి వెళ్లి పరిస్థితిపై ఈఎన్‌సీతో మాట్లాడారు.

కర్నూలుకు వెళ్లండమ్మా!

(మొదటిపేజీ తరవాయి) పాలమూరులోని ఆసుపత్రికి వెళ్లాలంటే వంద కి.మీ. దూరం. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలుకు 60 కి.మీ., రాయచూర్‌కు 55 కి.మీ. దూరం. అప్పుడూ కర్నూలుకే వెళ్లాల్సి వచ్చేది. జిల్లా ఏర్పాడ్డాక కూడా అదే దిక్కవుతోంది. గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల్లో పేదరికం ఎక్కువగా ఉంది. ఇంతటి సమస్య ఉన్న గద్వాల ఆసుపత్రిలో అత్యవసర వైద్యం అందించే ఏర్పాట్లు కూడా చేయలేకపోయారు. గద్వాల జిల్లాకేంద్రం అయ్యాక పరిస్థితి మారుతుందని, అత్యవసర వైద్యం అందే ఏర్పాట్లు చేస్తారని ఆశించారు. జిల్లా కేంద్ర అసుపత్రిలో డయాలసిస్ యూనిట్, 10 పడకలతో అత్యవసర విభాగం మంజూరయ్యాయి. అత్యవసర సేవలకు కీలకమైన రూ. 2 కోట్ల విలువ చేసే స్కానింగ్ యూనిట్ మంజూరుకు కూడా ప్రభుత్వం సానుకూలంగానే ఉంది. అంత భారీ ఖర్చుతో ఏర్పాటు చేసే స్కానింగ్ యంత్రానికి, అత్యవసర విభాగానికి 24 గంటల విద్యుత్తును అందుబాటులో ఉంచేందుకు అదనపు జనరేటర్‌ను అవసరం. కానీ వీటిని సమకూర్చుకుని అత్యవసర వైద్యం విభాగం ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టడం లేదు. ఇది ఏర్పాటయ్యేదాకా జిల్లాలోని గర్భిణులు, ప్రమాదాల బాధితులు అప్పులు చేసి ప్రైవేటు ఆసుపత్రులకో.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కర్నూలుకో వెళ్లక తప్పదు.

గద్వాల ఆసుపత్రిలో జరిగిన కాన్పులు, కేసీఆర్ కిట్ల పంపిణీ వివరాలు (ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారికి కేసీఆర్ కిట్ల అర్హత లేదు)			
నెల	సాధారణ కాన్పు	కోత కాన్పు	కేసీఆర్ కిట్లు
జూన్	182	48	163
జులై	183	54	161
ఆగస్టు(22 వరకు)	121	23	112

వెంటాడుతున్న వైద్యులు, సిబ్బంది కొరత : జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్‌కు అవసరమైన సహాయ సిబ్బందిని పొరుగు సేవల ద్వారా నియమించే ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. అన్ని వేళలా అందుబాటులో ఉండేలా మత్తు డాక్టర్ల నియామకం కూడా కీలకం. ఎముకల విభాగం, జనరల్ ఫిజీషియన్లు, చెవి, ముక్కు, గొంతు(ఈఎన్‌టీ), దంత, నేత్రవైద్య విభాగాలకు వైద్యులను అందుబాటులోకి తేస్తేనే పేదలకు అత్యవసర సేవలు అందే అవకాశం ఉంటుంది. గద్వాల ఆసుపత్రిలో 78 మంది వివిధ రకాల సిబ్బంది అవసరం. కానీ 18 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గద్వాల ఆసుపత్రికి ప్రతి రోజు వైద్యసేవల కోసం సగటున 700 మంది వస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందిలో 42 మంది రెగ్యులర్ వారు కాగా.. నలుగురు తాత్కాలిక పద్ధతిన, 14 మంది పొరుగు సేవల ద్వారా సేవలను అందిస్తున్నారు.

రెండువైపులా నష్టం.. : కాన్పు కోసం ఆసుపత్రికి వస్తే వారికి ప్రథమ చికిత్స అందించి, రేపటివరకు ఆగితే ప్రమాదం. . కర్నూలు, ఇతర ప్రాంతాలకు వెళ్లాలని సలహా ఇస్తున్నారు. ఆలస్యం చేస్తే ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న ఆందోళనలో గద్వాలలోని ప్రైవేటు ఆసుపత్రులకు, ఆర్థిక స్థోమత లేని వాళ్లు కర్నూలు ఆసుపత్రికి వెళ్తున్నారు. దీంతో వారికి కేసీఆర్ కిట్లు అందటం లేదు. పైగా వైద్యం కోసం చేసిన ఖర్చు అప్పుగా మారుతోంది. అలంపూర్ నియోజకవర్గం కేంద్రంలో 27 మంది వైద్యసిబ్బంది ఉండాలి. కానీ ముగ్గురు మాత్రమే ఉన్నారు. ఇలాంటి ఆసుపత్రికి గర్భిణులను తీసుకెళ్లలేని పరిస్థితి. గద్వాలకు తీసుకెళ్దామంటే అక్కడ వైద్యానికి భరోసా లేదు. ఇలాంటి పరిస్థితుల్లో కర్నూలు, ఇతర ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకెళ్లి కాన్పులు చేసుకున్న వారికి కేసీఆర్ కిట్లు అందించకపోవటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.



కాన్పుల విభాగంలో కన్పిస్తున్న ఖాళీ మంచాలు



రక్తం ఇచ్చిన వారికి రక్తం : ఆసుపత్రిలో ఉన్న రక్తనిధి కేంద్రాన్ని ఇంతకు ముందు వరకు రెడ్‌క్రాస్ వాళ్లు నిర్వహించారు. వారు శిబిరాల ద్వారా పెద్దఎత్తున సేకరించిన రక్తాన్ని వినియోగపడకపోవటంతో వృథా అయ్యేది. అందుకే రక్తనిధి కేంద్రాన్ని ఆసుపత్రి పర్యవేక్షకుల ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నాం. రోగికి రక్తం అవసరమైతే అందుకు బదులుగా బంధువులు ఎవరైనా ఇవ్వాల్సి ఉంటుంది. వారి నుంచి రక్తం సేకరించి మా దగ్గర ఉన్న రకాన్ని ఇస్తున్నాం. ఇప్పటికే రక్తదానం చేసినవారు తమ కార్డును తీసుకువచ్చినా వారికి రక్తం ఇస్తాం. వృథా ఉండదు. ప్రస్తుత నిర్ణయంతో రోగులకు ఎల్లప్పుడు రక్తం అందుబాటులో ఉంటుంది.

- ఫిరోజ్, రక్తనిధి కేంద్రం ఇన్‌ఛార్జి



24 గంటల అత్యవసర విభాగం లేకనే.. : గద్వాల ఆసుపత్రికి 10 పడకల అత్యవసర విభాగం మంజూరైంది. ఇందుకు జనరేటర్‌తోపాటు సిబ్బంది అవసరం. సీటీ స్కానింగ్ యూనిట్ కూడా త్వరలోనే ఇస్తామన్నారు. ఈ ఏర్పాట్లతో పాటు ఎముకల విభాగం, ఈఎన్‌టీ, ఛాతీ, మత్తు వంటి నిపుణులైన వైద్యులను నియమిస్తేనే అత్యవసర సేవలను 24 గంటలు అందుబాటులోకి తేవచ్చు. ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేసిన మత్తు డాక్టర్ ఉదయం వేళ సేవలను అందిస్తున్నారు. ఉదయం వేళలోనే ఆసుపత్రిలో కాన్పులు, ఇతర శస్త్రచికిత్సలు అందిస్తున్నాం. మిగతా సమయంలో డ్యూటీ డాక్టర్ అందుబాటులో ఉండి, అవసరమైన వైద్యం అందిస్తున్నారు.

- డా విజయ్‌కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	84–00	85–00
రిటైల్	99–00	100–00
డ్రెస్డ్	139–00	145–00
స్కిన్‌లెస్	163–00	170–00

స్వామీ వారధి కష్టాలు తీరవేమీ..?

(మొదటిపేజీ తరవాయి) బీచుపల్లి, మల్దకల్ వెంకటేశ్వర స్వామి, వేణిసోంపూర్ వేణుగోపాలస్వామి ఆలయం, పెబ్బేరు రంగసాయకస్వామి తదితర ఆలయాలను దర్శించుకుంటారు. నది అవతలి వైపు నదీతీర గ్రామాలప్రజలకూ ఇదేతీరుగా ఇబ్బందులు తప్పడం లేదు. ఇక్కడి నుంచి జిల్లాకు రావడానికి వారు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఆలయాలకు వెళ్లేందుకు భక్తులు ప్రత్యేకంగా వాహనాలు తీసుకుని వెళ్తున్నారు. కనీసం ఈ ఏడాది అయినా పూర్తవుతుందా అని ఆశించిన వారికి చివరికి నిరాశే మిగిలింది. భక్తులకు దూరాభారం పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. ప్రతినిత్యం ఇదేతీరుగా దర్శనమిస్తుంది.



అయిజ బస్టాండులో మంత్రాలయం, ఉరుకుందు స్వామి వద్దకు వెళ్లే బస్సు కోసం వేచి ఉన్న భక్తులు

వంతెన ఇక్కడే : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం పులికల్, కర్నూలు జిల్లా నాగులదిన్నె గ్రామాల మధ్యనున్న తుంగభద్ర నదిపై వంతెన నిర్మాణం చేపట్టారు. ఇక్కడ వంతెన నిర్మిస్తే ప్రయాణులకు దూరాభారం తగ్గుతుందని అధికారులు అంచనా వేసి ప్రతిపాదించారు. నదిలో ఒక కి.మీ. పొడవునా వంతెన నిర్మించారు. మొదట్లో 1993లో వంతెన నిర్మాణానికి అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. 2003లో తెదేపా హయాంలో వంతెన ప్రారంభించారు. ఆరేళ్లపాటు వంతెనను వినియోగించుకున్నారు. 2009లో తుంగభద్ర వరదలతో వంతెన కూలింది. అప్పట్లో రూ. 4.2 కోట్ల వ్యయంతో వంతెనను నిర్మించారు. అదేస్థానంలో కొత్తగా రూ. 42 కోట్లతో వంతెనను ప్రదిపాదించారు. 2013లో కొత్త వంతెన పనులను ప్రారంభించారు. ప్రస్తుతం నిర్మాణ పనులు సా...గుతున్నాయి. వంతెన 2016 జూన్‌లోనే పూర్తికావాల్సి ఉండగా అది జరగలేదు. మరో రెండేళ్ల గడువు పెంచారు. అప్పటికి కూడా పూర్తయ్యే పరిస్థితి కనిపించటం లేదని భక్తులు, ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.



వంతెన దగ్గర ఆటోల్లో ఉరుకుంద స్వామి దర్శనానికి వెళ్తున్న భక్తులు

అలంపూర్

ఇసుక అక్రమ తరలింపులో అయిదుగురి రిమాండు

అలంపూర్ : తుంగభద్ర నది సింగవరం గ్రామ సమీపంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. నిందితులు వెంకటేశ్వర్లు రమణారెడ్డి, సుధాకర్, స్వాములు, వెంకటేశ్వర్లును అలంపూర్ కోర్టులో రిమాండు చేసినట్లు తెలిపారు. వీరంతా కర్నూల్ జిల్లా మిడుతూర్ మండలం బన్నూర్ గ్రామానికి చెందిన వారని పోలీసులు పేర్కొన్నారు.

కంటివైద్య శిబిరం విజయవంతం

శాంతినగర్ : మండల కేంద్రమైన శాంతినగర్‌లో జిల్లా అంధత్వ నివారణ శాఖ, ఎనుగొండ రామిరెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. 82 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. వారిలో 35 మందిని కంటి శస్త్రచికిత్సల కోసం సిఫారసు చేశారు. అనంతరం వారిని మహబూబ్‌నగర్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ రావు, వెంకటేశ్వరాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పొంగిన వాగులు

మూడు గ్రామాలకు నిలిచిన రాకపోకలు



గార్లపాడు వాగు వద్ద నిరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

గార్లపాడు (ఇటిక్యాల), న్యూస్‌టుడే : మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో మూడు గ్రామాలలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. శనివారం 67.4 మిల్లీమీటర్లు, ఆదివారం రాత్రి 27.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తాజా వర్షాలు ఖరీఫ్ పంటలకు అనుకూలమని దిగుబడి పెరగవచ్చని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని గార్లపాడు, వల్లూరు, చాగాపురం, ఉదండాపురం వాగులు పొంగి పొర్లాయి. రెండు రోజులుగా ఆయా గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సోమవారం గార్లపాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ టీకా కోసం వెళ్లిన వైద్య సిబ్బంది గార్లపాడు వాగు దాటేందుకు ఇబ్బందిగా ఉండటంతో వెనుదిరిగి వెళ్లారు. వల్లూరు వెళ్లే రహదారిలో రెండు వాగులు ఉధృతంగా ప్రవహించడంతో గ్రామస్థులు అవస్థ పడాల్సి వచ్చింది. ఇటిక్యాల - చాగాపురం రహదారిలో వాగుపై నిర్మించిన కల్వర్టు అయిదు అడుగుల లోతులో ఉండటంతో కల్వర్టుపై నుంచి నీరు ప్రవహిస్తోంది. దీంతో చాగాపుర, శాంతినగర్, బట్లదిన్నె, షాబాద్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.



ఉధృతంగా ప్రవహిస్తున్న వల్లూరు వాగు

తెరపై ఈనాడు



అయిజ, న్యూస్‌టుడే : శివసాయి : జయ జానకి నాయక, **భవనేశ్వర్ :** అర్జున్ రెడ్డి, **శ్రీమాధవ్ :** విఐపి 2

సోమవారం నాటి కూరగాయల ధరలు



అయిజ, న్యూస్‌టుడే: టమాట –50, **వంకాయ** - 40, **బంగాళదుంప** – 40, **పచ్చిమిర్చి** – 30, **బెండకాయ** – 40, **బీరకాయ** – 40, **దోసకాయ** – 40, **చిక్కుడు** – 50 **గోకరకాయ** – 40, **బీన్స్** – 40, **దొండకాయ** – 40

పాఠశాలలో పాము కలకలం

అలంపూర్ పట్టణం, న్యూస్‌టుడే: అలంపూర్ ఎస్సీ వాడ పాఠశాల ఆవరణలో సోమవారం పాము కలకలం రేపింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉదయం పాఠశాలలో గదుల లోపలికి వెళ్లే సమయంలో పాము కనిపించింది. ప్రాథమిక పాఠశాల కావడంతో చిన్న పిల్లలందరు భయాందోళనకు గురయ్యారు. కొందరు స్థానికులు చాకచక్యంగా పామును చంపివేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. చుట్టు అపరిశుభ్ర వాతావరణం ఉండటం వల్లే పాములు, తేళ్లు వంటి విష పురుగులు వస్తున్నాయని తల్లిదండ్రులు వాపోయారు.



బడిబయట భయంతో నిలుచున్న విద్యార్థులు



పరిశీలిస్తున్న వైద్యురాలు

గొర్రెల్లో నీలి నాలుక లక్షణాలు

క్యాతూర్ (అలంపూర్ పట్టణం), న్యూస్‌టుడే : అలంపూర్ మండల పరిధిలోని గొర్రెలకు నీలి నాలుక లక్షణాలు కనిపిస్తున్నాయని మండల పశువైద్యాధికారి డా. పుష్పలత తెలిపారు. సోమవారం క్యాతూర్‌లో కొత్తగా వచ్చిన గొర్రెల యూనిట్లలో నీలి నాలుక వ్యాధి లక్షణాలను గుర్తించామన్నారు. నివారణకు తక్షణమే చర్యలు చేపట్టామని చెప్పారు. కాపర్లు వైద్యుల సూచనలు పాటించాలని, గొర్రెలన్నింటికీ టీకాలు చేయించాలన్నారు. అనుమానాలుంటే పశువైద్యులను సంప్రదించాలన్నారు.



కళావతికి జ్ఞాపికను అందజేస్తున్న తపాలాశాఖ ఉద్యోగులు, సిబ్బంది

సబ్‌పోస్ట్ మాస్టర్‌గా గరీబ్‌బాషా

ఉండవల్లి, న్యూస్‌టుడే : మండల కేంద్రం ఉండవల్లి సబ్‌పోస్ట్ మాస్టర్ (ఎస్‌పీవో)గా రాజోలి మండల ఎస్‌పీవోగా విధులు నిర్వహిస్తున్న గరీబ్‌బాషా సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కళావతి మహబూబ్‌నగర్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కళావతిని కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. నూతన ఎస్‌పీవోకు ఉద్యోగులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీపీఎంలు, ఈడీఎంసీలు ఎండి అబ్దుల్ జలీల్, చిన్నమద్దిలేటి, మనోహర్, రామ్‌గోపాల్, బాలాంజనేయులు, ఎం.డి మహమ్మద్ బాష, మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

అలంపూర్‌చౌరస్తా (ఉండవల్లి), న్యూస్‌టుడే : మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై చంద్రమోహన్ హెచ్చరించారు. సోమవారం మండల పరిధి అలంపూర్‌చౌరస్తాలో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడపటం వల్ల అధికంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఫలితంగా విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుతుపున్న వారిని గుర్తించి జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బీచుపల్లి ఆలయ పశువులు మృతి

బీచుపల్లి (ఇటిక్యాల), న్యూస్‌టుడే : బీచుపల్లి ఆంజనేయస్వామికి మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు సమర్పించిన దూడ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. జాతీయ రహదారిపై ఉన్న డివైడర్లపై మొక్కలను మేసేందుకు వచ్చిన కోడెదూడను సోమవారం ఉదయం హైదరాబాదు నుంచి కర్నూలు వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో బీచుపల్లి ఆంజనేయస్వామి దేవస్థానానికి చెందిన కోడెదూడ మృతి చెందింది. ఆదివారం సాయంత్రం డీసీఎం ఢీకొట్టడంతో ఆవు మృతి చెందిన సంఘటన మరువక ముందే మరో ప్రమాదం చోటు చేసుకోవడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

శాంతినగర్‌లో ధర్నా

శాంతినగర్, న్యూస్‌టుడే : మండల కేంద్రమైన శాంతినగర్‌లో సోమవారం ప్రజాసంఘాలు, ప్రతిపక్షపార్టీలు, రైతులు నీళ్ల కోసం, నిర్వాసితుల కోసం చేసిన ధర్నా విజయవంతమైంది. ధర్నాలో నాయకులు మాట్లాడుతూ.. మన జిల్లాకు రావాల్సిన నీళ్లను ఇతర ప్రాంతాలకు తరలించకూడదని, ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఆర్డీఎస్ రైతులను అదుకోవాలని, కాలువ నీటి విడుదల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలన్నారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తి చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఐకాస నాయకులు రాంమోహన్, తెదేపా జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కల్లు గీత కార్మికుల సంఘం అధ్యక్షుడు గజేందర్‌గౌడ్, తెదేపా సీనియర్ నాయకులు పూర్ణచందర్‌రావు, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు కొంకల భీమన్న, మూగెన్న, కాంగ్రెస్‌పార్టీ నాయకులు రామకృష్ణ రెడ్డి, దేవేందర్, అంజి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న రైతులు, ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీల నేతలు

చీరల పంపిణీని విజయవంతం చేద్దాం

ఉండవల్లి, న్యూస్‌టుడే: బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం 18 ఏళ్లు నిండిన మహిళందరికీ చీరలను కానుకగా ఇవ్వనుందని పంపిణీని విజయవంతం చేద్దామని తహశీల్దార్ మదన్ మోహన్ తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐలు, వీఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 18, 19, 20 తేదీలలో చౌక దుకాణాల ద్వారా మండల పరిధిలో 9 వేల మంది మహిళలకు చీరలను పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. మండలంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సుచరిత, సర్దార్‌భాషా, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



వీఆర్వోలతో సమీక్షిస్తున్న తహశీల్దార్

తెరాస సభ్యత్వ నమోదు

అయిజ, న్యూస్‌టుడే : అయిజ పట్టణంలోని పీఆర్ ఆర్ఎం ఐటీఐ, శివసాయి డిగ్రీ కళాశాల, సాయితేజ వొకేషనల్ కళాశాలల్లో విద్యార్థులకు సభ్యత్వ నమోదు చేయించినట్లు తెరాసవి జిల్లా సమన్వయకర్త సంకాపురం పల్లయ్య పేర్కొన్నారు. నియోజకవర్గంలో తెరాసవి 6 వేలకు పైగా సభ్యత్వ నమోదు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. నాయకులు వెంకటేశ్, ప్రశాంత్, అనీల్, వీరేశ్, రంగస్వామి, రాజు తదితరలు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన తర్వాతే ప్రతిపాదనలు పంపాలి

అలంపూర్ పట్టణం, న్యూస్‌టుడే : కల్యాణ లక్ష్మి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే ప్రతిపాదనలు పంపాలని తహశీల్దార్ లక్ష్మి కోరారు. సోమవారం అలంపూర్ తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోల సమావేశం నిర్వహించారు. రైతులకు సంబంధించిన పట్టా మార్పిడి పనులు ఆలస్యం చేయకుండా మ్యూటేషన్లు చేయాలన్నారు. పహానీలను పరిశీలించి ఎవరి పొలం ఎవరి అధీనంలో ఉందో గుర్తించి పట్టా మార్పులకు సిఫారసు చేయాలన్నారు. ప్రజల నుంచి ఏ దరఖాస్తులు, సమస్యలు వచ్చినా పెండింగ్‌లో ఉంచకోరాదని సూచించారు. ఆర్ఐ రవిప్రకాష్, సీనియర్ సహాయకుడు మద్దిలేటి పాల్గొన్నారు.

నాటిన మొక్కలకు బిల్లులు చెల్లించేందుకు చర్యలు



మాట్లాడుతున్న అధికారులు

అలంపూర్ పట్టణం : తెలంగాణ హరితహారంలో భాగంగా నాటిన మొక్కలన్నింటికీ జియో ట్యాగింగ్ చేసిన తర్వాతే బిల్లులు ఇవ్వాలని ఉపాధిహామీ ఏపీడీ సుల్తాన్ కోరారు. సోమవారం అలంపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, కంటి వెలుగు కార్యక్రమం తదితరాలపై ఎంపీడీవో మల్లిఖార్జున్ వివరించారు. ఎంఈవో అశోక్‌కుమార్, ఈవోఆర్డీ రమణారావు, ఏపీవో విజయ శంకర్ పాల్గొన్నారు.

అలంపూర్
టెలిఫోన్ ఎక్సేంజీ - 241298 పోలీస్ స్టేషన్ - 241333 ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ - 241345 మండల పరిషత్ - 241330 మెజిస్ట్రేట్ కోర్టు - 241337 సబ్ రిజిస్ట్రార్ - 241214 శ్రీశైలం ప్రాజెక్టు కార్యాలయం - 241328 గ్రామీణ వికాస బ్యాంక్ - 241354
అవినీతి నిరోధక శాఖ: 9440446143 తహసిల్దారు కార్యాలయం - 241334 కమ్యూనిటీ ఆసుపత్రి - 241300 సబ్ ట్రెజరీ - 241351 జోగులాంబ ఆలయం - 241327 స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ - 241326 విద్యుత్తు కార్యాలయం - 241340

అలంపూర్

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

ఉండవల్లి : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు తహశీల్దార్ మదన్‌మోహన్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీఆర్వోలు స్థానిక ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.



రాజోలి: బాల వినాయకుడికి చిన్నారుల పూజలు



మానవపాడు : నిమజ్జనానికి తరలిస్తున్న ప్రజలు



కొండపేట : యువకుల పూజలు

వాడవాడలా గణనాథుడికి పూజలు

శాంతినగర్, న్యూస్‌టుడే : మండల కేంద్రమైన శాంతినగర్‌లో సోమవారం ఎన్టీఆర్ కాలనీలోని వినాయక విగ్రహం వద్ద, కూడలిలో డ్రైవర్, వాహన యజమానులు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదానం చేశారు.

● ఎన్టీఆర్ నగర్‌లో గణపతి వద్ద జరిగిన అండర్ - 18 కబడ్డీ పోటీలలో రామాపురం జట్టు విజేతగా నిలిచింది. శాంతినగర్ రెండో స్థానం, మూడో స్థానంలో వడ్డేపల్లి జట్టు నిలిచింది. నాగరాజు, నిర్వాహకులు, యువకులు పాల్గొన్నారు.



పులికల : కొలువుదీరిన భారీ వినాయకుడు



ఉండవల్లి : రైతు సంఘం కార్యాలయం ఆవరణలో

పోటాపోటీగా లడ్డు వేలం..

రాజోలి : మండలకేంద్రమైన రాజోలి చిన్నమార్కెట్ వీధిలోని వినాయకుడి లడ్డూ వేలం నిర్వహించారు. ఈరన్న రూ.11,400లకు పాడి గెలుచుకున్నాడు. రెండు వెండి వినాయక విగ్రహాలను రమేష్ రూ.13,700 పాడి గెలుచుకున్నారు. వెండి లక్ష్మి బిళ్ల రూ.9,100, ఇతర సామగ్రిని కూడా వేలం వేయగా భక్తులు పోటాపోటీగా గెలుచుకున్నారు.

అన్నదానాలు : రాజోలిలోని వీవర్స్ కాలనీ, పునరావాస గృహాలలోని రాఘవేంద్ర కాలనీలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం లడ్డూ వేలం పాటలు కొనసాగాయి. వందలాది భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పూజలు..

ఉండవల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ప్రతి రోజు గణనాథుడికి నిర్వాహకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉండవల్లిలోని రైతు సంఘం కార్యాలయ ఆవరణలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొండపేట (ఇటిక్యాల) : బీచుపల్లి అనుబంధ కొండపేట గ్రామంలో విఘ్నేశ్వరుడు విశేష పూజలందుకుంటున్నాడు. గ్రామంలోని మహిళలు, యువతకు క్రీడా పోటీలను నిర్వహించారు.

రాజోలి : రాజోలి శ్రీరాంనగ్ కాలనీ, వీవర్స్ కాలనీలలో మందలాది మంది భక్తులకు అన్నదానం చేశారు. కొత్త రాజోలిలో భజనలు చేశారు. బాల వినాయకుల వద్ద బాలలు ప్రత్యేక పూజలు చేశారు. యువకులకు క్రికెట్ బాల్‌అవుట్ పోటీలు నిర్వహించారు. మాన్‌దొడ్డి, నసనూరు, పెద్దతాండ్రపాడు మండలపాల వద్ద రాత్రి వేళ భజనలు ఏర్పాటు చేశారు.

శాంతినగర్ : గణేష్ ఉత్సవ కమిటీ, మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. నిమజ్జనం బాధ్యత మండలపాల నిర్వాహకులదేనని శాంతినగర్ ఎస్ఐ మహేందర్ అన్నారు. శోభయాత్ర సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, డీజేలు వాడకూడదని హెచ్చరించారు. ఊరేగింపులో మద్యం సేవించకూడదన్నారు. మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలన్నారు.

ఘనంగా నిమజ్జనం..

మానవపాడు : మానవపాడు మండలంలో పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలాయి. మానవపాడు, అమరవాయి, పోతులపాడు, జల్లాపురం, బోరవెల్లిలో భక్తిశ్రద్ధలతో విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. మేళాతాళాలు, నృత్యాలతో యువత రంగులు పుసుకుంటూ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం బీచుపల్లి కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

అయిజ : వినాయక విగ్రహాలకు సోమవారం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పులికల్‌లో ఫ్రెండ్ షిప్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో, మాలపేట వినాయకుడి దగ్గర అన్నదానం చేశారు. బలిజపేటలో పూసల వినాయకుడి దగ్గర మహామంగళ హారతి నిర్వహించారు.

బ్రాహ్మణులకే ధ్రువపత్రాలు ఇవ్వాలి

మానవపాడు, న్యూస్‌టుడే : బ్రాహ్మణులను గుర్తించి బ్రాహ్మణులకే మాత్రమే కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని బ్రాహ్మణ సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ ఉమాకాంత్ శర్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మున్నెప్పకు వినతి పత్రం అందజేశారు. రాజా రమేష్, రాజేంద్ర ప్రసాద్, వినయ్ కౌశల్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బ్రాహ్మణులు

సామూహిక సెలవులో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

అయిజ, న్యూస్‌టుడే : సీపీఎస్ విధానాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవులో ప్రతిఒక్కరూ పాల్గొనాలని సీపీఎస్ మండల కమిటీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఉపాధ్యాయులంతా కలిసి ఎమ్మార్సీ కార్యాలయం దగ్గర నిరసన చేపట్టారు. ఆసుత్రి సిబ్బంది ఆసుపత్రి బయట నిరసన తెలిపారు. ముందస్తుగా సెలవు లేఖకు ఉపాధ్యాయులు ఎంఈవోకు, ఏఎన్ఎంలు, సిబ్బంది డా.స్వరూప రాణికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు వీరేశ్, ఏఎన్ఎంలు దానమ్మ, మేరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సెలవు లేఖను డా.స్వరూప రాణికి అందజేస్తున్న ఏఎన్ఎంలు



అయిజ : తెదేపా కార్యాలయంలో సంబరాలు చేసుకుంటున్న కార్యకర్తలు

నంద్యాల గెలుపుతో తెదేపా సంబరాలు

అయిజ, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా నంద్యాల ఎమ్మెల్యే స్థానాన్ని తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో కేక్‌కోసి ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. ప్రజలు తెదేపా వైపే ఉన్నారని తాజా విజయంతో స్పష్టమైందని పేర్కొన్నారు. మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా కన్వీనర్ రామచంద్రారెడ్డి, నాయకులు అంజి, నరసింహయ్య శెట్టి, ఉప్పల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ : ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి భూమబ్రహ్మానందరెడ్డి భారీ విజయం సాధించడంతో సోమవారం అలంపూర్ గాంధీచౌక్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆంజనేయులు ఆధ్వర్యంలో బాణాసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో తెదేపా నాయులు ముజీఫ్, గట్టాల హాజీ,విశ్వం, నరసింహ్మా, పెద్దకృష్ణయ్య, పాల్గొన్నారు. మండల తెదేపా అధ్యక్షుడు మద్దిలేటి, ఉండవల్లి తెదేపా మండల అధ్యక్షుడు రవికుమార్‌గౌడు, గోపాల్ హర్షం వెలిబుచ్చారు.

కంటి వెలుగుపై ర్యాలీ

మేడికొండ (అయిజ), న్యూస్‌టుడే : మండలంలోని మేడికొండలో సోమవారం కంటివెలుగు కార్యక్రమంపై ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని కంటివెలుగును విజయవంతం చేయాలని నినదించారు. బస్టాండులో విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటిచూపు కోల్పోయిన వారికి చూపు తెప్పించేందుకు శస్త్రచికిత్స నిర్వహిస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి వెంకటేశ్, హెచ్ఎం ఆగస్టీన్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

పప్పుశనగ రాయితీ పెంచాలని వినతి

అయిజ, న్యూస్‌టుడే : ప్రభుత్వం రైతులకు రాయితీ కింద అందించే పప్పుశనగ విత్తనాలను 50 శాతం రాయితీకి అందించాలని మార్కెట్‌యార్డు ఛైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, అయిజ రైతు సంఘం నాయకులు సోమవారం హైదరాబాదులో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఇప్పటి వరకు 33 శాతం రాయితీపై విత్తనాలను అందజేస్తున్నారని వివరించారు. నాగర్‌దొడ్డి రిజర్వాయర్ నుంచి అయిజ మండలానికి తవ్విన కాలువకు మరమ్మతు చేపట్టి సాగునీరు వదిలేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, తిప్పారెడ్డి, తిరుమల్‌రెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నిరంజన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మార్కెట్ యార్డు ఛైర్మన్, రైతు సంఘం నాయకులు

బకాయిలు చెల్లించాలంటూ ఉపాధి కూలీల నిరసన

రాజోలి, న్యూస్‌టుడే : కుటుంబ పోషణ కోసం ఉపాధి పనులు చేస్తుంటే.. మూడు నెలలుగా కూలీ డబ్బులు రాక నానా ఇబ్బందులు పడుతున్నామంటూ రాజోలి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోని పునరావాస గృహాల వద్ద సుమారు 50 మందికి పైగా కూలీలు రహదారిపై నిరసన తెలిపారు. ఒక్కో కూలీకి జూన్ మాసం నుంచి డబ్బులు రావడం లేదని, చిట్టీలు ఇచ్చినా డబ్బు రాలేదంటూ వెనక్కి పంపుతున్నారని కూలీలు వాపోయారు. కుటుంబాలు గడవక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పొలం పనులకు వదులుకొని హరితహారం కార్యక్రమంలో ఉపాధి పనుల్లో పాల్గొంటున్నామని, అయినా కూలీ డబ్బులు సకాలంలో రాకుంటే ఎలా అని పేర్కొన్నారు. అధికారులు స్పందించి డబ్బులు అందించాలని వారు కోరారు. ఈ విషయంపై ఏపీడీ సుల్తాన్‌ను వివరణ కోరగా నిధులు వచ్చాయని, త్వరలో కూలీలకు అందజేస్తామని తెలిపారు.



నిరసన వ్యక్తం చేస్తున్న కూలీలు

రాజోలి శివారులో ఎండిపోయిన తుంగభద్ర నది



రెండు జీవ నదుల మధ్యన నడిగడ్డగా పేరున్న జోగులాంబ జిల్లా గతంలో ఎన్నడూ చూడని విచిత్ర పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఏటా నీటితో నిండుగా కనిపించే తుంగభద్ర నది చరిత్రలో ఎన్నడూ లేనంతగా నేడు చుక్కనీరు లేక ఎడారిగా మారింది. ఫలితంగా ఈ తీరం వెంట వరి పంటను సాగు చేసే రైతులంతా పొలాలను బీడులుగా పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది పరోక్షంగా బియ్యం ధరలపై ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయని. . ఇతర రాష్ట్రాల్లోను ప్రాముఖ్యమున్న ఈ ప్రాంతానికే పరిమితమైన బీపీటీ సోనా రకం బియ్యం ఈ ఏడు తినలేమేమోనని అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, రాజోలి

సోనావరి కనుమరుగు

- తుంగభద్ర తీరం వెంట వేల ఎకరాల్లో బీడు
- నదిలో నీరు లేక పంట వేయని రైతులు
- బియ్యం ధరలపై ప్రభావం



చిన్నధన్వాడలో వరినాట్లు వేయక ఖాళీగా..

సోనా బియ్యం.. వీటి పేరు చెప్పగానే అందరికీ తుంగభద్ర తీరం వెంట సాగు చేసే బియ్యమే గుర్తుకు వస్తాయి. తుంగభద్ర నీటితో సాగయ్యే బియ్యపు గింజలు కొంచెం తీపితో.. గట్టిగా ఉంటాయి. ఇతర రాష్ట్రాల్లో ఈ బియ్యానికి మంచి గిరాకీ ఉంది. ఈ ఏడాది ఈ బియ్యం కనిపించడం కష్టమే. ఎందుకంటే తుంగభద్ర నదిలో చుక్కనీరు లేక ఎక్కడా సాగు ప్రారంభించలేదు. ఇప్పటికే ఖరీఫ్ సగం ముగిసింది. సెప్టెంబర్ నెల వస్తున్నా. . జిల్లాలోని తుంగభద్ర తీరం పరిసర గ్రామాల్లో వరి పంట ప్రారంభం కాలేదు. వేల ఎకరాల్లో సాగు నిలిచిపోగా కొందరు ఆరుతడి పంటలను సాగు చేసే ప్రయత్నాలు ప్రారంభించారు.



రాజోలిలో నారు పోసినా.. తీయకుండా వదిలేసిన దృశ్యం

సాగు ఇలా.. : కర్ణాటక నుంచి వచ్చే తుంగభద్ర నది జోగులాంబ జిల్లా అయిజ మండలం కుట్కనూరు వద్ద జిల్లాలో ప్రవేశిస్తుంది. అయిజ, వడ్డేపల్లి, రాజోలి, మానవపాడు, అలంపూర్, ఉండవెల్లి మండలాల్లోని దాదాపు 22 గ్రామాల తీరాలను తాకుతూ అలంపూర్ మండలం గొందిమల్ల కృష్ణానదిలో విలీనం అవుతుంది. ఈ నది నీటిని నమ్ముకొని రాజోలి, టి - గార్లపాడు, బుడమర్సులో రెండు ఎత్తిపోతల పథకాలున్నాయి. నదీతీరం వెంట మోటార్ల సాయంతో వేల ఎకరాలల్లో పంటలను అన్నదాతలు సాగు చేస్తున్నారు. ఇలా.. 20 వేలకు పైగా ఎకరాలలో ఏటా రెండు పంటలను సాగు చేస్తున్నారు. ఇందులో 15వేల ఎకరాలకు పైగా వరి సాగు చేస్తారు. తుంగభద్ర నది నుంచి వచ్చే ఆర్డీఎస్ కాలువ నుంచి వచ్చే నీటితో మరో 15వేల ఎకరాల వరకు వరి సాగు చేపడతారు. ఇందులో అత్యధికంగా సోనా, హంస రకాల పంట పండిస్తారు. నదిలో చుక్కనీరు లేకపోవడంతో వరి సాగుపై తీవ్ర ప్రభావం పడింది. ఎక్కడా వరి సాగు ప్రారంభం కాలేదు. ఎత్తిపోతల పథకాలకు నీరు అందక సాగు చేసిన పంటలు ఎండుతున్నాయి. నీరు లేక భూగర్భ జలాలు ఇంకిపోయాయి. రాజోలి, తుమ్మిళ్ల, చిన్నధన్వాడ తదితర గ్రామాలలో వరిసాగు కోసం కొందరు రైతులు వరినారు సిద్ధంగా ఉంచుకున్నా.. నదికి నీరు రాకపోవడంతో వేసిన నారు కూడా ఎండిపోయే పరిస్థితి నెలకొంది. రైతులు మొక్కజొన్న, పత్తి పంటలను సాగు చేసేందుకు సిద్ధం అవుతున్నారు.

ధరలకు రెక్కలు

అలంపూర్ నియోజకవర్గంలోని రైతులంతా బోర్ల ద్వారా పండించిన వరి బియ్యాన్ని కాకుండా.. తుంగభద్ర నీటితో సాగు చేసిన పంటలనే కొనుగోలు చేయడం అలవాటు. గత ఏడాది పంట వచ్చిన సమయంలో కొత్త బియ్యం క్వింటా ధర రూ. 3,300 నుంచి రూ. 3,600 వరకు అమ్మకాలు జరిగాయి. ప్రస్తుతం మార్కెట్లో బియ్యం ధర రూ. 4,400 నుంచి రూ. 4,600 వరకు ఉంది. జోగులాంబ జిల్లాతో పాటు, కర్నూలు జిల్లాలో కూడా వరిసాగు లేకపోవడంతో బియ్యం ధరలకు రెక్కలు వచ్చే ఆస్కారం అధికంగా కనబడుతోంది. క్వింటాపై రూ. వెయ్యి నుంచి రూ. 1500 వరకు పెరగవచ్చని అన్నదాతలే చెబుతున్నారు. వరి పంట లేకపోవడం వల్ల రైస్‌మిల్లులకు గడ్డు పరిస్థితి తప్పదని వారు పేర్కొంటున్నారు.



పది ఎకరాలు ఖాళీగా.. : వర్షాకాలంలో నీటితో కలకలలాడే తుంగభద్ర నది ఎన్నడూ లేనట్లుగా ఎండిపోయి రైతులకు తీవ్ర కష్టాన్ని కలిగిస్తోంది. నేను ఏటా నాకున్న 10 ఎకరాలలో నెల్లూరు సోనా రకం వరి పంట సాగు చేసేవాణ్ని. ఈ ఏడాది నదిలో చుక్క నీరు లేదు. చిన్నపాటి వర్షాలు మాత్రమే పడుతున్నాయి. ఈ నీటితో నదిలో నీరు వచ్చే పరిస్థితి లేదు. దీంతో ఇప్పటికీ నా పది ఎకరాలు ఖాళీగానే ఉంచాను. నాతో పాటు చాలా మంది రైతులు వరిసాగు ప్రారంభించ లేదు. చేసేది లేక మొక్కజొన్న పంట వేయాలని ఆలోచిస్తున్నాను.

– వెంకటేశ్వర్‌రెడ్డి, రైతు, చిన్నధన్వాడ



నదీ తీరంలో 300 అడుగుల్లో నీరు :

వర్షాలు లేక.. నదిలో నీరు లేక అన్నదాతల పరిస్థితి అధ్వానంగా ఉంది. ఏటా నా అయిదు ఎకరాలలో వరిసాగు చేసేవాణ్ని. ఈ సారి నదిలో నీరు లేకుండా పోవడంతో వరి నాట్లు వేయలేదు. రాజోలి ఎత్తిపోతల పథకం, నదీతీరం వెంట ఎక్కడా వరినాట్లు లేవు. చేసేది లేక రూ. 80వేలు ఖర్చు పెట్టి బోరు వేయించాను. అది కూడా 300 అడుగుల్లో నీరు పడ్డాయి. ఆ నీటితో రెండు ఎకరాలలో ఉల్లినాట్లు వేశాను. నదీ తీరంలో నీరు లేని గడ్డు పరిస్థితి ఈ ఏడాదే వచ్చింది.

– రఫీ, రైతు, రాజోలి

అవినీతే ప్రాజెక్టులకు అడ్డు : నాగం



కర్వెనలో భాజపా నేతలు నాగం, నామాజీ, పద్మజారెడ్డి

కర్వెన (భూత్పూర్), న్యూస్‌టుడే : తెలంగాణ రైతాంగానికి మేలు చేసే జలాశయాలు, ప్రాజెక్టులను ఎవరూ అడ్డుకోవడం లేదని, తెరాస ప్రభుత్వ అవినీతే ప్రాజెక్టుల పురోగతికి ప్రధాన అడ్డంకిగా మారిందని భాజపా సీనియర్ నాయకులు, మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల సందర్శనలో భాగంగా సోమవారం సాయంత్రం కర్వెనలో కొనసాగుతున్న కురుమూర్తిరాయ జలాశయ పనులను జిల్లా నాయకులతో కలిసి పరిశీలించారు. సాగునీటి కోసం రాష్ట్రంలో నిర్మిస్తున్న ప్రాజెక్టులపై కమీషన్లు రాబట్టేందుకు పనులు నెమ్మదిగా సాగేలా ప్రభుత్వ పెద్దలు యత్నిస్తున్నారని ఆరోపించారు. కర్వెన సభలో ముప్పై నెలల్లో పాలమూరు ఎత్తిపోతలను పూర్తి చేస్తామన్న ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి ప్రాజెక్టు పురోగతిని ఎప్పుడైనా సమీక్షించారా అని ప్రశ్నించారు. పనులు ప్రారంభించి 14, 15 నెలలు గడుస్తున్నా.. 10శాతం పనులు కూడా పూర్తికాకపోవడం ప్రభుత్వానికి పాలమూరు ప్రాజెక్టులపై ఏపాటి శ్రద్ధఉందో తెలుస్తుందన్నారు. మల్లన్న సాగర్, కాళేశ్వరం ప్రాజెక్టుల పరిహారం ఎకరాకు రూ. 6లక్షలు నుంచి చెల్లిస్తూ ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులకు మాత్రం రూ. 3. 50 లక్షలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని నాగం నిలదీశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గుత్తేదారులకు దోచిపెట్టేందుకు అక్కడ పరిహారం పెంచి ఇస్తున్నారని ఆరోపించారు. ఇక్కడి రైతులకు మేలు చేయాలంటే అదే పరిహారం పాలమూరులోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారని మాటిమాటికి చెబుతున్న జిల్లా ప్రజాప్రతినిధులు ఎక్కడ అడ్డుకున్నామో చూపాలన్నారు. రైతులకు పరిహారం, పనుల్లో నాణ్యత, అవినీతిని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఆయన వెంట భాజపా జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, నాగురావు నామాజీ, రతంగ్ పాండురెడ్డి, నింగిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఎగ్గని నర్సిములు నాయకులు పాల్గొన్నారు.

తిమ్మాజీపేట : కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పనులను చకచకా చేయిస్తూ డిసెంబరుకల్లా నీళ్లను అందిస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులపై జోల పాట పాడుతూ అంతులేని అలసత్వం ప్రదర్శిస్తున్నారని భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్దన్‌రెడ్డి మండిపడ్డారు. తిమ్మాజిపేట మండలంలోని పోతిరెడ్డిపల్లి సమీపంలో నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులను భాజపా నాయకులు సోమవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా నాగం మాట్లాడుతూ రైతులకు మల్లన్నసాగర్ పనులవద్ద గుత్తేదారులతో అదనంగా డెయిరీలు, గొర్రెలను ఇప్పించిన ముఖ్యమంత్రి ఇక్కడివారిని మాత్రం మరచిపోయారన్నారు. నల్లమట్టిని గుత్తేదారులు అక్రమంగా తీసుకెళ్తున్నారని, దళారులు మట్టికి సంబంధించిన డబ్బును వసూలు చేసుకు తింటున్నారన్నందుకు నన్ను గ్రామాల్లో తిరగనివ్వమంటూ చౌకబారు బెదిరింపులకు పాల్పడుతుండటం హాస్యాస్పదమని విమర్శించారు. తెరాస పుణ్యమా అని మట్టిలోనూ రూ. కోట్లలో అవినీతి చోటుచేసుకుందని, తెరాస నాయకులు దళారులుగా వ్యవహరిస్తూ గుత్తేదారుల శిబిరాల్లోకి రైతులను పిలిచించుకొని సంతకాలు చేయించుకుంటున్నారన్నారు. జిల్లాలోని తెరాస మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలంతా కలిసి రైతులకు తక్కువ పరిహారం ఇప్పించి గొంతులు కోశారన్నారు. భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగూరావ్ నామాజీ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాల పార్టీ అధ్యక్షులు నాగం శశిధర్‌రెడ్డి, పద్మజారెడ్డి, నాయకులు రతంగ్‌పాండురంగారెడ్డి, ధనాళ వెంగళ్‌రావు, అర్థం రవి, కాశన్న, హర్యానాయక్, మల్లయ్య గౌడ్, గిరిజాశంకర్, శ్రీను, బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలు చేస్తేనే సమస్యల పరిష్కారం



నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : పోరాటాలు చేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని, పరిష్కారం అయ్యే వరకు పోరాటాలు నిర్వహించాలని ఆచార్య హరగోపాల్ అన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అమలు చేయకపోవడం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని, అందరు ఆశించారని కాని పరిస్థితి దానికి భిన్నంగా ఉందని తెలిపారు. మహిళలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదని వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి కిష్టయ్య మాట్లాడుతూ.. పదో పీఆర్సీ ఆధారంగా కేజీబీవీ ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులకు వేతనలు ఇవ్వాలని అన్నారు. విద్యాశాఖలోని మహిళా ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సెలవులు వర్తింపజేయాలని కోరారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రఘుపాల్, రవికుమార్, కార్యదర్శులు సలీం, వేణుగోపాల్, ఉపాధ్యక్షురాలు ఉమాదేవి, సభ్యురాలు జయంతి తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

బీచుపల్లి (ఇటిక్యాల), న్యూస్‌టుడే : ఈ నెల 30వ తేదీన పాలమూరులో ఏర్పాటు చేసిన విగ్రహాల నిమజ్జనానికి బీచుపల్లిలో ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులు, గద్వాల డీఎస్పీ బాలకోటి, మహబూబ్‌నగర్ డీఎస్పీ భాస్కర్‌తో కలిసి పరిశీలించారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి సుమారు 400పై చిలుకు భారీ విగ్రహాలు బీచుపల్లికి రానున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. నదిలో నీటి ప్రవాహ పరిస్థితి, విగ్రహాలు మునుగుతాయా లేదా, వాటిని నదిలోకి తీసుకెళ్లేందుకు సిద్ధం చేసిన క్రేన్లను పరిశీలించారు. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు విగ్రహాలు రానుండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తుపై పోలీసులు చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనాలను పూర్తి చేస్తామని డీఎస్పీ బాలకోటి ఉత్సవ కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ వలయాధికారి సురేష్, ఎస్ఐ జగదీష్, మహబూబ్‌నగర్ జిల్లా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మద్ది యాదిరెడ్డి, సభ్యులు పుల్లయ్య, పటోల్ల లక్ష్మారెడ్డి, పాండురంగ, మోహన్ యాదవ్, వీహెచ్‌పీ నగర కార్యదర్శి గుబ్బ భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలపై ఉత్కంఠ!



బాలానగర్ : రహదారి సమీపంలో మద్యం దుకాణం

- వచ్చే నెలలో కొత్త మద్యం విధానం
- పురపాలిక, నగర పంచాయతీల్లోని దుకాణాలకు మినహాయింపు
- ఆబ్కారీ ఆదాయంపై ప్రభావం చూపించే అవకాశం

మద్యం కొత్త విధానం రూపొందుతోంది.. దీనిపై వ్యాపార వర్గాల్లో ఆసక్తిగా చర్చ సాగుతోంది. . సుప్రీంకోర్టు రహదారులపై మద్యం దుకాణాలను తీసివేయాలని తీర్పు చెప్పిన నేపథ్యంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందా? అనే విషయంపై అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.. వచ్చే నెలతో మద్యం దుకాణాలకు ఇచ్చిన లైసెన్స్ గడువు ముగుస్తుంది.. పురపాలిక.. నగర పంచాయతీ పరిధిలోని రోడ్లపై ఉన్న మద్యం దుకాణాలకు ఈ విధానంలో మినహాయింపు ఇవ్వనున్నట్లు సమాచారం.. గ్రామ పంచాయతీల పరిధిలో రోడ్లమీద ఉన్న దుకాణాలను మాత్రమే తీసి జాతీయ రహదారికి కొంత దూరంగా ఏర్పాటు చేసే అవకాశం ఉంది.. మొత్తంగా మరో ఎనిమిది రోజుల్లో కొత్త విధానం రానుంది.. వ్యాపారులు అందరు కూడా దానిలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారా? అని ఎదురు చూస్తున్నారు.. ఈ నేపథ్యంలో జిల్లాలో పరిస్థితులపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (నేరవిభాగం)

మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో మద్యం దుకాణాలు రహదారుల పక్కన ఎక్కువగా ఉన్నాయి. వనపర్తి జిల్లాలో మాత్రమే తక్కువ సంఖ్యలో ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 65 మద్యం దుకాణాలు ఉంటే రహదారుల పక్కన 53 ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో 45 మద్యం దుకాణాలు ఉండగా 30 రాష్ట్ర రహదారులపై ఉన్నాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో 24 మద్యం దుకాణాలు ఉంటే 15 రహదారులపై ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఎక్కువ మద్యం దుకాణాలు రహదారుల పక్కన ఉన్నాయి. ఉమ్మడి జిల్లా పరిధిలోని అన్ని మద్యం దుకాణాల ద్వారా ఏటా రూ.800 నుంచి రూ.900 కోట్ల వరకు మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. గుడుంబా రహిత జిల్లాగా ప్రకటన చేసిన నేపథ్యంలో 35 శాతం అమ్మకాలు పెరిగాయి.

మినహాయింపు ఇవ్వనున్నారు..

రహదారులపై ఉన్న మద్యం దుకాణాలను తొలగించాలని సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర అబ్కారీ అధికారులు తర్జనభర్జన చేశారు. జాతీయ రహదారిపై మద్యం దుకాణాలు తీసివేస్తే ఇబ్బంది వస్తుందని గుర్తించారు. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాలు వ్యవహరించిన విధానాలను పరిశీలించారు. చాలా రాష్ట్రాలు పురపాలక, నగర పంచాయతీ పరిధిలో ఉండే మద్యం దుకాణాలకు మినహాయింపు ఇచ్చారు. ఇదే విధానాన్ని జిల్లాల్లో అమలు చేయనున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం ఉమ్మడి జిల్లా పరిధిలో 114 మద్యం దుకాణాలు, 13 బార్లు రహదారిపై ఉన్నాయి. ఈ నిర్ణయం కారణంగా దాదాపు 30 శాతం దుకాణాలకు మినహాయింపు వచ్చే అవకాశం ఉంది. బార్లు అయితే దాదాపుగా పురపాలికల పరిధిలోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో వాటన్నింటికీ మినహాయింపులు రానున్నాయి. మినహాయింపులు ఇచ్చినప్పటికీ చాలా మద్యం దుకాణాలు జాతీయ రహదారికి దూరంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

ఆదాయంపై ప్రభావం..

జిల్లాలు	రోడ్డుమీద ఉన్న మద్యం దుకాణాలు	బార్‌లు
మహబూబ్‌నగర్	53	10
జోగులాంబ గద్వాల	15	1
నాగర్‌కర్నూల్	30	1
వనపర్తి	16	1
మొత్తం	**114**	**13**

జాతీయ, రాష్ట్ర రహదారులపై మద్యం దుకాణాలు తీసివేయాలని న్యాయస్థానం ఆదేశాలతో అబ్కారీ శాఖ ఆదాయంపై ప్రభావం పడనుంది. టెండర్ల సమయంలో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో రహదారుల పొడవునా ఉన్న మద్యం దుకాణాలకే ఎక్కువగా డిమాండ్ ఉండేది. వాటికే ఎక్కువగా దరఖాస్తులు వచ్చేవి. ప్రస్తుత జోగులాంబగద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తాలోని రెండు మద్యం దుకాణాలకు రెండేళ్ల క్రితం ఒకదానికి 61.. మరో 53 దరఖాస్తులు వచ్చాయి. ఇక అలంపూర్ చౌరస్తాలోని రెండు మద్యం దుకాణాలకు సైతం 50కి పైగా దరఖాస్తులు వచ్చాయి. ఈ రెండు దుకాణాలు ఏడాదికి రూ.10 కోట్లకు పైగా వ్యాపారం సాగిస్తాయి. ఇవన్నీ కూడా రహదారికి కొంత దూరంలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఫలితంగా అబ్కారీ ఆదాయంపై తీవ్రమైన ప్రభావం చూపిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఇలాంటి మద్యం దుకాణాలను లోపలికి మార్చితే ప్రతి ఏడాది రూ.100 నుంచి రూ.200 కోట్ల మేర ఆదాయం తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు, అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

కొత్త విధానం రావాల్సి ఉంది..



వచ్చే నెలతో మద్యం దుకాణాలు, బార్‌లకు ఇచ్చిన లైసెన్స్ గడువు ముగుస్తుంది. దీని కోసం అధికారులు కొత్త మద్యం విధానాన్ని సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంటనే నోటిఫికేషన్ ఇచ్చేందుకు అవకాశం ఉంది. రహదారిపై ఉన్న మద్యం దుకాణాలను లోపలికి మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే మున్సిపాల్టీ, నగర పంచాయతీల్లో ఉన్న మద్యం షాపులు, బార్‌లకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. కొత్త పాలసీ వచ్చిన వెంటనే కొత్తగా తీసుకున్న నిర్ణయాలు తెలిసేందుకు అవకాశం ఉంది.

– జయసేనారెడ్డి, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్

ఎండిన జలాశయానికి ఊరట

తుంగభద్రలో పెరిగిన నీరు



నీటితో కనబడుతున్న సుంకేసుల జలాశయం



అలంపూర్ వంతెన వద్ద నీటిలో మునిగిన తాత్కాలిక దారి

రాజోలి, న్యూస్‌టుడే : రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగడంతో జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి శివారులో ఉన్న సుంకేసుల జలాశయానికి స్వల్పంగా నీరు వచ్చి చేరింది. ఎగువన కురిసిన వర్షాల కారణంగా నీరు రావడంతో.. ఎండిపోయిన జలాశయానికి ఊరట కలిగింది. గేట్ల వద్ద తేలిన మట్టి, రాళ్లు నీటితో మునిగిపోయాయి. మరో రెండు రోజుల వరకు నీటి ప్రవాహం కొనసాగే అవకాశం ఉన్నట్లు డ్యాం అధికారులు తెలిపారు. వచ్చిన నీటితో ఎలాంటి నీటిమట్టం నమోదు కాలేదని జలాశయం అధికారులు తెలిపారు. డ్యాం మొత్తం నీటిమట్టం 292.00 మీటర్లు, 1.20 టిఎంసీల నీరు నిల్వ సామర్థ్యం ఉండగా, నెల రోజులుగా నదిలో నీరులేక ఎడారిలా మారగా, ప్రస్తుతం నీటితో కొంత జలకళ కనబడుతోంది.

అలంపూర్ పట్టణం : వర్షాకాలం ఆరంభం నుంచి బోసిన పోయిన తుంగభద్రకు సోమవారం అలంపూర్ వద్ద నీరు రావడంతో సోమవారం నీటి మట్టం పెరిగింది. దీంతో అలంపూర్, ర్యాలంపాడు గ్రామాల మధ్యన తాత్కాలికంగా నిర్మించుకున్న మట్టి రహదారి సైతం మునిగిపోయింది. దీంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. వంతెన నిర్మాణ పనులు ఇంకా పూర్తికాక పోవడంతో మట్టి రహదారిపైనే ఏటి ఆవలి మూడు గ్రామాలు సుల్తానాపురం, ర్యాలంపాడు, జిల్లేల పాడు ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఆయా గ్రామాల ప్రజలు కర్నూలు వెళ్లి చుట్టూ తిరిగి మండల కేంద్రానికి చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నేడు జాతీయ క్రీడా దినోత్సవ ర్యాలీ

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మహబూబ్‌నగర్ స్టేడియం మైదానం నుంచి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు డీవైఎస్‌వో టీవీఎల్ సత్యవాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేడియం నుంచి గడియారం కూడలి, డీఈవో కార్యాలయం మీదుగా క్రీడాకారులు, క్రీడా సంఘాలు, సీనియర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో ఈ ర్యాలీ కొనసాగుతుందని పేర్కొన్నారు.

మినీ మైదానానికి ఎకరా స్థలం అందజేత

శాట్స్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి ఉదారత



అంగీకార పత్రాన్ని కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు అందజేస్తున్న శాట్స్ ఛైర్మన్.. చిత్రంలో డీవైఎస్‌వో, జేసీ

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : జిల్లాలో క్రీడల నిర్వహణకు తన వంతు తోడ్పాటు అందించేందుకు కృషిచేస్తానని రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌ను కలిసి చిన్నచింతకుంట మండలంలోని అల్లీపురం గ్రామంలో ప్రభుత్వ సహకారంతో మినీ స్టేడియం వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టు, ఆడిటోరియం నిర్మాణాలకుగాను సర్వే నంబరు 156, 228లో ఉన్న తన ఎకరా భూమిని ప్రభుత్వానికి ఉచితంగా అందజేసేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అల్లీపురం గ్రామంలో మినీ మైదానం ఇతర క్రీడల నిర్వహణకు అవసరమైన చేపట్టాల్సిన కార్యక్రమాలకు ప్రభుత్వం, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం ఎకరా పొలం అందిస్తున్న అంగీకార పత్రం కలెక్టర్‌కు అందజేశారు. జేసీ శివకుమార్‌నాయుడు, నారాయణపేట ఉప కలెక్టర్ కృష్ణఆదిత్య, యువజన, క్రీడల అభివృద్ధి అధికారి సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల విధానాలతో తగ్గుతున్న సాగు

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి



సదస్సులో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

పాలమూరు, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల సాగు రోజురోజుకు తగ్గిపోతోందని, వ్యవసాయంపై రైతులు కూడా ఆసక్తి చూపని పరిస్థితి నెలకొందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంద్యాల నర్సింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ కళాభవన్‌లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రతినిధుల సభ రెండో రోజు సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో ప్రభుత్వాలు సంస్కరణలు తేకపోవడం, మేలు రకమైన వంగడాలను, ఆధునాతన వ్యవసాయ పద్ధతులను రైతులకు కల్పించకపోవడం, పంటకు అవసరమైన సాగునీటికి అందించకపోవడం, ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడంతో రైతులు వ్యవసాయంపై అయిష్టత చూపుతున్నారని తెలిపారు. ప్రభుత్వాలు నూతన వ్యవసాయ విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంజిలయ్యగౌడ్, వెంకట్రాంరెడ్డి, నాయకులు ఏ.రాములు, ఆర్ రాంరెడ్డి, చంద్రకాంత్, రమేష్, రాము, విష్ణు, తిరుమలయ్య, పాల్గొన్నారు.

భూసర్వేకు రాజకీయాలను అంటగడుతున్నారు

పాలమూరు : రాష్ట్రంలో చేపడుతున్న సమగ్ర భూ సర్వేకు సీఎం కేసీఆర్ రాజకీయ రంగును పూస్తున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంద్యాల నర్సింహారెడ్డి ఆరోపించారు. సోమవారం మహబూబ్‌నగర్‌లో ఆయన విలలేకరులతో మాట్లాడారు. భూ సమస్య అనేది ఒక్క తెరాస సమస్య కాదని, అది అందరి సమస్యని తెలిపారు. కాని అన్ని వర్గాల వారితో సమావేశం ఏర్పాటు చేయకుండా, సలహాలను తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయించి రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేయిస్తున్నారని తెలిపారు. కృష్ణా, గోదావరి నదులపై మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలు ఆనకట్టలు కట్టి తమ నీటిని దోచుకుంటున్నారని, ఈ విషయం తెలిసినా పట్టించుకోవడం లేదన్నారు. వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతుండగా రైతులకు పంట రుణాలు ఇవ్వకుండా, రుణమాఫీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెడుతుందన్నారు. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ రైతు సమస్యలపై దక్షిణ భారత దేశంలోని పలు రాష్ట్రాల సదస్సును వచ్చే నెల 16 నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా 162 రైతు సంఘాలతో కలిసి నవంబరు 20న పార్లమెంటు ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, నాయకులు రామిరెడ్డి, రమేష్, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.



లైట్ల తయారీలో సూచనలు చేస్తున్న డీపీఎం నాగమల్లిక

నెల రోజులు.. రూ.1.24 లక్షల వ్యాపారం

- 50వేల సౌరశక్తి దీపాల తయారీ లక్ష్యం
- స్వయం ఉపాధిలో దివ్యాంగులు
- చిన్న పరిశ్రమను నెలకొల్పేందుకు ఆసక్తి

న్యూస్‌టుడే, పాలమూరు

వారంతా దివ్యాంగులు.. సమాజంలో తమకంటూ ఒక స్థానాన్ని పొందాలనే ఆకాంక్ష ఉన్నవారు.. వారంతా ఒక బృందంగా ఏర్పడి జట్టు కట్టి ఉపాధిని పొందుతున్నారు. ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ సౌరశక్తి దీపాలు తయారు చేయడమే కాదు, వాటిని మార్కెటింగ్ చేస్తూ లాభాలను గడిస్తున్నారు.. ఇలా నెల రోజుల్లో రూ.1.24 లక్షల విలువైన వస్తువులను తయారు చేసి విక్రయించారు.. మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల చేత మెప్పును పొందుతున్నారు.



సౌరశక్తి దీపాలను కలెక్టరేట్ వద్ద విక్రయిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ డీఆర్‌డీఏ-ఐకేపీ ఆధ్వర్యంలో పాలమూరు దివ్యాంగుల సొసైటీ పేరుతో ఒక సంస్థను స్థాపించి అందులో వికలాంగులకు సౌరశక్తి దీపాల తయారీలో శిక్షణ ఇచ్చి వారికి చేయూతను అందించారు. జులై 11న రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీర్ హరీశ్‌రావు ఈ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వచ్చే ఏడాది జులై 11వ తేదీ నాటికి 50 వేల సౌరశక్తి దీపాలను తయారు చేయడమే లక్ష్యంగా దివ్యాంగులు నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే దివ్యాంగులు ప్రతిరోజు సౌరశక్తి దీపాలను తయారు చేస్తున్నారు. నెల రోజుల వ్యవధిలో 764 దీపాలను దివ్యాంగులు తయారు చేసి విక్రయించారు..

నేరుగా విక్రయం : సౌరశక్తి దీపాలను తయారు చేసిన దివ్యాంగులు వాటిని వారే విక్రయిస్తున్నారు. ప్రతి రోజు నాలుగు బృందాలుగా ఏర్పడి, ప్రతి బృందంలో ఇద్దరు చొప్పున దివ్యాంగులు ఉండి, తాము తయారు చేసిన దీపాలను బ్యాగులలో వేసుకొని జిల్లా కేంద్రంలో విక్రయిస్తున్నారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రతి సోమవారం, జడ్పీ వద్ద జరిగే సమావేశాలలో, అన్ని ప్రభుత్వ శాఖలలోకి వెళ్లి స్వయంగా తిరుగుతూ అమ్ముతున్నారు. ఎస్పీ రెమా రాజేశ్వరి ఈ కేంద్రాన్ని పరిశీలించి వారిని అభినందించడమే కాకుండా తమ పోలీస్ స్టేషన్లలో పెద్ద లైట్ల అవసరముంటుందని, అందుకు తమ సిబ్బందికి చెబుతానని మాట ఇచ్చి ఆ విధంగా ఈ లైట్లను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నారు. కలెక్టర్ కూడా అన్ని శాఖలు వీటిని కొనుగోలు చేసేలా సూచనలను చేశారు. నెల రోజుల వ్యవధిలో 268 సౌరశక్తి దీపాలను అమ్మి రూ.1.24 లక్షల ఆదాయాన్ని పొందారు. అంతేకాకుండా తమ తొలి నెల వేతనాలను ఒక్కొక్కరు రూ.2500 చొప్పున తీసుకున్నారు. తమ వేతనాలను ఇంకా పెంచుకుంటామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఒక పరిశ్రమను నెలకొల్పే ఆసక్తి ఉందని వారు చెబుతున్నారు.

అయిదు రకాల దీపాల తయారీ : విద్యుత్తు ఖర్చు లేకుండా అంతా సౌరశక్తితో నడిచే దీపాలను దివ్యాంగులు తయారు చేస్తున్నారు. వీరు అయిదు రకాల దీపాలను తయారు చేస్తున్నారు. 0.25 వాట్స్ నుంచి 3 వాట్స్ సామర్థ్యం ఉన్న దీపాలను వారు తయారు చేసి విక్రయిస్తున్నారు.

అసెండో లైట్ : దివ్యాంగులు తయారు చేస్తున్న దీపాలలో అసెండో లైట్ చాలా పెద్దది. దీని ధర రూ.1600 ఉంది. 3 వాట్స్ సామర్థ్యంతో ఉండి 12 గంటల నుంచి 200 గంటల వరకు పని చేస్తోంది. మూడు రకాల లైట్ల వెలుతురు దీని ప్రత్యేకత. దీనికి సౌరశక్తి ఫలకంతో రీఛార్జి చేయవచ్చు. 4 గంటలు ఎండలో పెడితే చాలు. చరవాణిని కూడా రీఛార్జి చేసుకోవచ్చు.

స్టడీ లైట్.. : చదవడానికి అనువుగా ఉండే విధంగా దీనిని తయారు చేస్తున్నారు. 0.3 వాట్స్ నుంచి 0.5 వాట్స్ సామర్థ్యంతో ఉంటుంది. రెండు విధాలా లైట్లు ఇందులో ఉన్నాయి. ఇది 5 గంటల నుంచి 10 గంటల వరకు పని చేస్తోంది. దీని ధర రూ.500లుగా నిర్ణయించారు. సౌరశక్తి ఫలకాన్ని ఇస్తారు.

సూపర్ మినీ లైట్.. : 0.5 వాట్స్ సామర్థ్యంతో సూపర్ మినీ లైట్‌ను తయారు చేస్తున్నారు. అయిదు గంటల నుంచి పది గంటల వరకు పని చేస్తోంది. దీని ధర రూ.250లుగా ఉంది. ఈ లైట్‌కు వెనుకవైపే సౌరశక్తి ఫలకాన్ని బిగించి ఇస్తారు. వెలుతురులో పెడితే చాలు అదే రీఛార్జి అవుతుంది.

మినీ లైట్.. : చిన్న లైట్ 0.5 వాట్స్‌తో తయారు చేస్తారు. దీని ధర రూ.200లు ఉంది. **ప్యాకెట్ లైట్.. :** లైట్లలో ఇది చిన్న లైట్. దీనిని జేబుల్లో కూడా పెట్టుకొని వెళ్లవచ్చు. దీని ధర రూ.150లు ఉంది. అత్యవసర సమయంలో ఉపయోగపడుతుంది. 0.25వాట్స్‌తో తయారు చేస్తారు. ఏడాది పాటు గ్యారంటీ కూడా ఉంది.



తయారు చేసిన లైట్లను ప్యాకింగ్ చేస్తున్న దివ్యాంగులు



పోలియోతో.. : నాకు అయిదేళ్లు ఉన్నప్పుడే పోలియో సోకి నా ఎడమ కాలు పోయింది. దీంతో ఇంట్లోనే ఉండే దాన్ని. తాను కుటుంబానికి భారంగా ఉంటున్నా అనుకునేదానిని. కాని ఇప్పుడు నేను ఇంట్లో నుంచి బయటకు వచ్చి ఉపాధిని పొందుతున్నా. అందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఇప్పుడు నేనే కుటుంబానికి ఆసరాగా నిలబడతా. ఇప్పుడు ధైర్యంగా బతుకుతానని భరోసా వచ్చింది.

- సుజాత, దివ్యాంగురాలు, శివశక్తి నగర్, మహబూబ్‌నగర్.



కలెక్టర్ ఆలోచనతో మా జీవితాల్లో మార్పు : దివ్యాంగులకు ఒక ఉపాధి కేంద్రాన్ని పెట్టాలనే ఆలోచన కలెక్టర్ రావడం ఆనందంగా ఉంది. తమ జీవితాలను కలెక్టర్ పూర్తిగా మార్చేశారు. ఈ ఉపాధిని మేమంతా సద్వినియోగం చేసుకుంటాం. ఇంకా అభివృద్ధి చేసుకోవడానికి కృషి చేస్తాం. ఎవరైనా ఆర్డరు ఇస్తే ఎన్ని కావాలంటే అన్ని తయారు చేసి ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాం.

- రాజేశ్వరి, దివ్యాంగురాలు, అచ్చాయపల్లి, మూసాపేట

అన్నివిధాలా సహకారం.. : దివ్యాంగుల అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తున్నాం. నిత్యం వారి పనులను పర్యవేక్షణ చేయడానికి మా సిబ్బంది అక్కడే ఉంటున్నారు. ఐకేపీ మార్కెటింగ్ కమిషన్ నుంచే రూ.3.42 లక్షలు రుణం ఇచ్చాం. వాటి ద్వారానే సౌరశక్తి దీపాలను తయారు చేయడానికి కావాల్సిన అన్నిరకాల వస్తు సామగ్రిని కొనుగోలు చేసి వారికి ఇచ్చాం. అంతేకాకుండా శిక్షణ ఇప్పించాం. ఇంకా కొత్త మోడళ్లలో దీపాలను తయారు చేయడానికి అవసరమైన శిక్షణకు కూడా అందించడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నాం.

- జగదీశ్వర్‌రెడ్డి, డీఆర్‌డీవో

భారత క్రీడా ఆణిముత్యం.. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని వేడుకగా జరుపుకొనే జాతీయ క్రీడా దినోత్సవం రానురాను తూతూమంత్రంగా మారుతోంది. . క్రీడల అభివృద్ధికి పాలకులు హామీలు ఇచ్చినా అమలు అంతంతమాత్రమే.. కాని జిల్లాకు చెందిన చిన్నారులు, యువత ధ్యాన్‌చంద్ స్ఫూర్తిని అందిపుచ్చుకుంటున్నారు.. ఉన్న కొద్దిపాటి సౌకర్యాలనే సద్వినియోగం చేసుకుంటూ క్రీడల్లో రాణిస్తున్నారు..



టేబుల్ టెన్నిస్ ఆడుతున్న క్రీడాకారులు

సౌకర్యాలు లేకున్నా ప్రతిభ

- గ్రీన్‌ఫీల్డు మైదానాలు అందుబాటులోకి వస్తే మెరుగైన శిక్షణకు అవకాశం
- శిక్షకుల కొరత తీర్చడంపై దృష్టి పెట్టాలి
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ క్రీడలు

క్రీడలకు 2006 నుంచి ప్రభుత్వాలు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించడం లేదు. కేవలం స్టేడియాల నిర్మాణానికి మాత్రం ఏటా నిధులు మంజూరు చేస్తున్నా ఒక్క మినీ మైదానం కూడా అందుబాటులోకి రాలేదు. ఇటీవల జిల్లాలకు రూ.2 లక్షల చొప్పున శాట్స్ బడ్జెట్ కేటాయించింది. వీటితో క్రీడా పరికరాలను కొనుగోలు చేయాలని ఆదేశాలు పంపించారు. ఉన్న సిబ్బంది, శిక్షకులకు ఇవి సరిపోతాయి.

అందుబాటులోకి రాని మైదానాలు : ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అప్పట్లో గ్రీన్‌ఫీల్డు మైదానాల నిర్మాణానికి నియోజకవర్గానికి ఒక మైదానం మంజూరైంది. నాగర్‌కర్నూల్, నారాయణపేట, దేవరకద్రల్లో అప్పట్లో స్థలాలు లేక ప్రతిపాదనలు పంపించలేదు. గద్వాల, అలంపూర్, కొల్లాపూర్, కల్వకుర్తి, మక్తల్, వనపర్తిలో మైదానాలు నిర్మించారు. ఇప్పటికే గద్వాల, కొల్లాపూర్, కల్వకుర్తి పూర్తయినప్పటికీ శిక్షకులు లేక నిర్వహణ గాలికి వదిలేశారు. మహబూబ్‌నగర్ స్టేడియం మైదానం ఆధునికీకరణకు రూ.2.50 కోట్లు మంజూరయ్యాయి. మహబూబ్‌నగర్‌లో కొత్తగా ఇండోర్ మైదానం కోసం రూ.2.65 కోట్లు, నారాయణపేటకు రూ.2.65 కోట్లు మంజూరయ్యాయి. జడ్చర్ల మైదానం ఆధునికీకరణకు రూ.90లక్షలు శాట్స్ మంజూరు చేసింది. దేవరకద్ర, నాగర్‌కర్నూలు గ్రీన్‌ఫీల్డు మైదానాలకు స్థలాలను అన్వేషించి ప్రతిపాదనలు పంపించారు.

శిక్షకుల కొరత

మహబూబ్‌నగర్ స్టేడియం మైదానంలో నిర్వహణ నిధుల నుంచి అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్ శిక్షకులు కొనసాగుతున్నారు. అలాగే స్టేడియంలో ఈత శిక్షకుడు, వెయిట్‌లిఫ్టింగ్‌కు పేఅండ్‌ప్లే కింద ఇద్దరు ఉన్నారు. గద్వాల, వనపర్తిలో ఫుట్‌బాల్, హాకీ కోచ్‌లున్నారు. వీరికి జీతాలు సక్రమంగా అందడం లేదు. క్రీడల నిర్వహణ వర్ధమాన క్రీడాకారులను తయారు చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో ఇద్దరు నుంచి ముగ్గురు శిక్షకుల అవసరం ఉంది. అలాగే గ్రీన్‌ఫీల్డు మైదానాల నిర్వహణకు నలుగురు సిబ్బంది కోసం ప్రతిపాదించినా నేటికీ ప్రభుత్వం నియమించలేదు.

కొత్త ప్రయోగం కస్తూర్బాల్లో అకాడమీలు : రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో కేజీబీవీల్లో అయిదు అకాడమీలను నెలకొల్పారు. ఇప్పటికే 150 మంది క్రీడాకారిణులను వీటికి ఎంపిక చేశారు. అలాగే క్రీడా పాఠశాలలకు గత ఏడాది 25 మంది ఎంపిక కాగా ఈ ఏడాది 40 మంది బాలబాలికలను రాష్ట్రస్థాయి ఎంపికల కోసం జిల్లా నుంచి పంపించారు. వారికి డీఎస్‌ఏ ఆధ్వర్యంలో ప్రత్యేక తర్ఫీదు ఇవ్వడంతో 40 మంది ఎంపికయ్యారు.

ప్రతిభకు పట్టం..

2016-17 సంవత్సరంలో పలువురు క్రీడాకారులు వివిధ క్రీడాంశాల్లో జాతీయ స్థాయికి ఎదిగారు. అత్యధికంగా గత ఏడాది వందకు పైగా చిన్నారులు అండర్-14, 17 ఎస్‌జీఎఫ్‌లో జాతీయ స్థాయికి ఎదిగారు. క్రికెట్ అండర్-19 టోర్నీలో ముగ్గురు, ఎస్‌జీఎఫ్ అండర్-17,14 విభాగాల్లో వాలీబాల్ క్రీడాంశంలో ఆరుగురు, తైక్వాండోలో 8 మంది, యోగా -12, ఖోఖో-4, అథ్లెటిక్స్-4, సాఫ్ట్‌బాల్-8, హ్యాండ్‌బాల్-6, క్రికెట్ -7, బాక్సింగ్-4, చదరంగం-2, కిక్‌బాక్సింగ్-8, నెట్‌బాల్ -7, ఫుట్‌బాల్ -12 మంది, త్రోబాల్-3 జాతీయ స్థాయికి ఎదిగారు. వీటితోపాటు క్రీడా సంఘాల టోర్నీల్లోనూ రాటుదేలారు. అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయిలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ జిల్లా క్రీడాకారులు అందుకున్నారు.



లయ

అంతర్జాతీయ స్థాయి కీర్తి.. : ఈ ఏడాది క్రీడా సంవత్సరంలో కేవలం చదరంగం ఒక్క క్రీడాంశంలోనే జిల్లా కీర్తి అంతర్జాతీయ స్థాయికి మార్మోగింది. జడ్చర్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కుమారి లయ ఆన్‌లైన్ చదరంగంలో ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించింది. 2016లో ఫిడే మాస్టర్ టైటిల్ అందుకున్న లయ 2017 జులైలో అంతర్జాతీయ చదరంగం మాస్టర్ టైటిల్ సొంతం చేసుకొంది. చదరంగం ఆన్‌లైన్ ఫిడే రేటింగ్‌తో కొనసాగుతోంది. నాగర్‌కర్నూల్ జిల్లా శ్రీపురానికి చెందిన లయ జడ్చర్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతూ శిక్షకుడు అమీర్‌బాష వద్ద తర్ఫీదు పొందింది. ఆన్‌లైన్‌లో చదరంగంలో పలు దేశాల క్రీడాకారులపై విజయం సాధించి ఈ ఘనత అందుకుంది.



శిక్షకుల కోసం ప్రతిపాదనలు పంపించాం.. : మహబూబ్‌నగర్ ప్రధాన స్టేడియంతోపాటు మినీ మైదానాల్లో శిక్షకుల ఆవశ్యకతపై శాట్స్‌కు పలుసార్లు లేఖలు పంపించాం. వారు కూడా ప్రతిపాదనలు కోరారు. మహబూబ్‌నగర్‌లో నలుగురు మాత్రమే శిక్షకులున్నారు. జిల్లావ్యాప్తంగా నిర్మించిన గ్రీన్‌ఫీల్డు మైదానాలకు నలుగురు సిబ్బంది, ముగ్గురు శిక్షకుల అవసరం ఉంది. ఖేలో ఇండియా టోర్నీలకు నిధులు ఆశించిన మేర అందడం లేదు. క్రీడా కోచ్‌లతో పాటు మైదానాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. అన్ని వసతులు కల్పిస్తే జాతీయ స్థాయికి ఎదిగేలా క్రీడాకారులను తయారు చేస్తాం.

- టీవీఎల్ సత్యవాణి, డీవైఎస్‌వో, మహబూబ్‌నగర్



సంప్రదాయ ఆటలు.. ఆరోగ్యానికి బాటలు

కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, ఖోఖో ఆటలకు ఇప్పుడు ఎంత ప్రాధాన్యం ఉందో.. కొన్నేళ్ల కిందట సంప్రదాయ ఆటలకు అంతే ప్రాధాన్యం ఇచ్చేవారు.. కాని నేటి విద్యార్థి లోకం ఆ ఆటలను ఎవరూ ఆడటం లేదు.. వాటిని పూర్తిగా మరిచారు. ప్రస్తుతం ఆడుతున్న ఆటలతో పాటు సంప్రదాయ ఆటలను ఆడితే నేటి విద్యార్థులకు ఎంతో ప్రయోజనం అవుతుందని ఓ ప్రైవేటు సంస్థ చేసిన పరిశోధనలో వెల్లడైన నిజాలు. చిన్నప్పటి నుంచి సంప్రదాయ ఆటలు ఆడటంతో జ్ఞాపకశక్తి పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు. మానసికంగా ఉల్లాసంగా ఉండటమే కాకుండా శరీరకంగా దృఢంగా ఉంటారు. విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతోంది. పాత ఆటలను విద్యార్థులకు పరిచయం చేసి సాయంత్రం సమయంలో ఆడించడానికి ప్రభుత్వం, వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఉంది. క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంప్రదాయ ఆటలపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం.

– న్యూస్‌టుడే, మరికల్

గుంతలాట..

ఆటలో ఇద్దరికి సమానంగా ఇచ్చిన ఏవేని గింజలను ఎవరైతే ఎక్కువ మోతాదులో గెలుస్తారో వారే విజేతలు. ఈఆటలో ఇచ్చిన గింజలను వేగంగా లెక్కించడంతో గెలుపునకు దారితీస్తుంది. ఏగుంత నుంచి మొదలు పెడితే ఎక్కువ ఉన్న గుంత తనకు స్వాధీనం అవుతుందో తెలుసుకుని మొదలు పెట్టవలసి ఉంటుంది. దీంతో పోటీతత్వం పెరుగుతోంది.



కోతికొమ్మచ్చి ఆట..



8 నుంచి 14 ఏళ్లలోపు వయసున్న విద్యార్థులు కోతికొమ్మచి ఆట ఆడటంతో శరీరం పరిపుష్టి ఏర్పడి, పాకడం, ఎగరడం, దూకడం వంటివి సునాయాసంగా నేర్చుకుంటారు. దీంతో పలు ప్రయోజనాలు ఉంటాయని వ్యాయామ ఉపాధ్యాయులు చెబుతున్నారు.



తొక్కుడు బిళ్ల..

ఒంటి కాలుతో ఎగరడం, ఆటలో బిల్లను ఏ డబ్బాలో వేయాలో తెలుసుకొని తెలివిని ఉపయోగించి గెలుపు సాధించడానికి ప్రయత్నం చేయడం చేస్తారు. దీంతో కాళ్ల కండరాలు బలంగా ఏర్పడటమే కాకుండా నిత్య జీవితంలో పనులను అవలీలగా చేసుకునేందుకు వీలుపడుతుంది. శరీర సమతుల్యత ఏర్పడుతుంది.

అచ్చన్న గిల్లలు..

చిన్న గిల్లలతో ఆట ఆడటంతో సంఖ్యల గురించి అవగాహన ఏర్పడుతుంది. పిల్లలు జట్లుగా ఏర్పడి క్రీడల్లో సహసంబంధాలు పెంపొందించుకుంటారు.



దాగుడు మూతలు..

విద్యార్థులు దాగుడు మూతల ఆటను ఆడటంతో బాల్యం నుంచే శబ్దగ్రాహణ శక్తి ద్వారా వ్యక్తి కదలికలను గుర్తించడం, విద్యార్థుల్లో అన్వేషణ శక్తి పెరగడం జరుగుతోంది. ఉత్సాహం పెంపొంది చురుకుదనం ఏర్పడుతోంది.



ఎగురు దుంకులాట..

దీనిని ఆడటంతో ప్రతి ఒక్క విద్యార్థి ఆటలు ఆడటానికి ఆసక్తి చూపుతారు. చురుకు దనం పెరుగుతుంది. ఎదిగే దశ విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతోంది.



సంకల్పం.. సత్ఫలితం

నిత్యం నీటిఎద్దడితో నరకయాతన పడిన విద్యార్థులు.. కనీస అవసరాలు తీర్చుకునేందుకు నీళ్లులేక ఇబ్బందులు పడుతున్న కస్తూర్బా పిల్లలు.. గత వేసవి వరకు భూత్పూర్ కస్తూర్బాలో వినిపించిన మాట. ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోయినా, భూగర్భజలాలు అడుగంటుతున్నా.. ఓ చక్కని ప్రయత్నం కస్తూర్బా విద్యార్థుల నీటి కష్టాలు తీర్చింది. జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ముందు చూపుతో ప్రయోగాత్మంగా చేసిన ప్రయత్నం మురుగు శుద్ధి కర్మాగారం (సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు) విజయవంతమై సత్ఫలితాన్ని ఇచ్చింది. శుద్ధి తర్వాత విద్యార్థుల అవసరాలకు, పచ్చదనానికి కావాల్సినన్ని నీరు అందుతున్నాయి.

న్యూస్‌టుడే, భూత్పూర్

జిల్లాలోని కరవు పరిస్థితులు, విద్యాసంస్థల్లో నీటి కష్టాలపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్ రొనాల్డ్‌రోస్ సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌పై ఆసక్తి చూపారు. చెన్నై కంపెనీ తోడ్పాటుతో ఇజ్రాయెల్ దేశ సాంకేతిక నైపుణ్యం వినియోగంతో రూ.10 లక్షలు వెచ్చించి రాష్ట్రంలోనే తొలిసారిగా భూత్పూర్ కస్తూర్బా విద్యాలయంలో ప్రయోగాత్మకంగా (సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు) మురుగు శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేశారు. కలెక్టర్ కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించిన ప్రతిసారి ప్లాంటు వినియోగం, లాభాలను ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు వివరిస్తున్నారు. దీంతో వృథా నీటి పునర్వినియోగం సాధ్యమైంది.



కస్తూర్బాలో సాగు చేస్తున్న కూరగాయల తోట

కూరగాయల సాగుకు నీరు..

కస్తూర్బా ఆవరణలోని మురుగుశుద్ధి కర్మాగారంతో నిత్యం 6 కిలోలీటర్ (కేఎల్‌డీ) నీటిని పూర్తిస్థాయిలో శుద్ధమైన నీరుగా మారుస్తున్నారు. శుద్ధి చేసిన నీటిని విద్యార్థులు మరుగుదొడ్లకు వినియోగిస్తుండగా, మిగతా నీటిని పాఠశాల ఆవరణలో శుభ్రం చేయడానికి వాడుతున్నారు. ఆవరణలో కూరగాయల సాగుకు కూడా వినియోగిస్తున్నారు. శుద్ధి చేసిన నీటితో ఇప్పటికే ఆవరణలో టమాట, వంకాయ, గులాబి, బంతిపూలు, చామంతి, ఆకుకూరలు పాలకూర, పుంటికూర, మెంతికూర సాగు చేస్తున్నారు. వృథా నీటిని పరికరాల ద్వారా శుద్ధి చేసి తిరిగి వినియోగించడంతో పాఠశాలలో నీటికష్టాలు పూర్తిగా తగ్గిపోయాయి.

మరో నాలుగు కస్తూర్బాల్లో..

భూత్పూర్ కస్తూర్బా విద్యాలయంలోని మురుగు శుద్ధి (సీవేజ్ ప్లాంట్) విజయవంతం కావడంతో విద్యా శాఖ అధికారులు జిల్లాలోని మరో నాలుగు కస్తూర్బా పాఠశాలల్లో మురుగు చికిత్స కార్మాగారాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. చెన్నై కంపెనీ సహకారంతో మహబూబ్‌నగర్, ఊట్కూర్, గండీడ్, మిడ్జిల్ కస్తూర్బా విద్యాలయాల్లో ఇప్పటికే పనులు చేపడుతున్నారు. ఇదే స్ఫూర్తితో పాలమూరు పురపాలిక పరిధిలోని లక్ష్మినగర్‌కాలనీ సమీపంలో చిక్కుడువాగు పెద్ద మురుగు నీటి శుద్ధి కర్మాగారాన్ని నిర్మించేందుకు పురపాలిక అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. శుద్ధి చేసిన నీటిని మొక్కల పెంపకానికి వినియోగించేందుకు ప్రణాళికలు రూపొందించారు.



భూత్పూర్ కస్తూర్బా లోని సీవేజ్ ప్లాంటు

- ఫలితాన్నిచ్చిన సీవేజ్ ప్లాంటు
- వృథానీరు పునర్వినియోగం
- భూత్పూర్ కస్తూర్బాలో తీరిన నీటి కష్టాలు
- శుద్ధినీటితో కూరగాయల సాగు



ఇబ్బందులు తొలగాయి : నీటి ఎద్దడి కారణంగా విద్యార్థులు నానా తంటాలు పడాల్సి వచ్చింది. ఉన్న కొద్దిపాటి నీరు విద్యార్థుల అవసరాలకు, వినియోగానికి సరిపోక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఇలాంటి తరుణంలో సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు కస్తూర్బాకు కల్పతరువుగా మారింది. వృథా నీటిని శుద్ధిచేసిన తర్వాత వ్యక్తిగత అవసరాలకు, మొక్కల పెంపకానికి, కూరగాయల సాగుకు వినియోగిస్తున్నాం. ఇప్పటి వరకు మంచి కూరగాయలు సాగు చేశాం.

- పావని, ప్రత్యేక అధికారిణి, కస్తూర్బా విద్యాలయం, భూత్పూర్

అక్క బాటలో నడిచేద్దామా!

> జీవితానికి కొలమానం
> డబ్బు కాదు సంతృప్తి,
> సంతోషం
> – భర్తృహరి

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!



కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశా్రా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!



టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

– బి. రామారావు, నిజామాబాద్

సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!



ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క ☐
2. Dream క ☐
3. Elephant క ☐
4. Eye క ☐
5. Frog క ☐
6. Stick క ☐
7. Story క ☐
8. Pen క ☐

- కె.గోపాల పిళ్లై, సంతపేట

చిలిపి ప్రశ్న



విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

ఎవరు భిన్నం?



a

b

c

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE


డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?



ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?

- షేక్ బికారి, హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు: ఒకే ఒకటి: 1. కవి 2. కల 3. కరి 4. కన్ను 5. కప్ప 6. కర్ర 7. కథ 8. కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! **ఎవరుభిన్నం? :** a

పురపాలికలకు..
ట్యాంకు బండ్ శోభ

- మంజూరుకు ప్రభుత్వ ఆమోదం
- కమిషనర్లకు ఉత్తర్వులు జారీ



పేట : ట్యాంకుబండ్ నిర్మాణానికి ఎంపికైన కొండారెడ్డిపల్లి చెరువు

న్యూస్‌టుడే, నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయలో భాగంగా ప్రతి పురపాలికలో ఒక చెరువును అభివృద్ధి చేసి మినీ ట్యాంక్ బండ్‌గా మార్చేందుకు నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర పురపాలికశాఖ కమిషనర్ టీకే శ్రీదేవి పురపాలికల పరిధిలోని ఏదైన ఒక చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చేందుకు అవసరమైన నిధుల ప్రతిపాదనలను పంపించాలని జిల్లా కలెక్టర్ల ద్వారా కమిషనర్లను ఆదేశించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నాలుగు పురపాలికలు, 5 నగర పంచాయతీల్లో ఒక్కో చెరువును మిషన్ కాకతీయ పథకంలో అభివృద్ధి చేసి మిని ట్యాంక్ బండ్‌గా మార్చేందుకు వేయాల్సిన అభివృద్ధి పనులు, నిధుల వ్యయంతో కూడిన ప్రతిపాదనలను సిద్ధం చేసేందుకు పుర కమిషనర్లు, ఇంజినీర్లు సమాయత్తం అవుతున్నారు.

ప్రభుత్వం ఇప్పటికిదాకా ప్రతి నియోజకవర్గంలో ఒక చెరువును అభివృద్ధి చేసి మినీ ట్యాంక్ బండ్‌గా మార్చేందుకు నిధులు మంజూరు చేసింది. పురపాలికల పరిధిలో ఉన్న చెరువులను మినీ ట్యాంక్ బండ్‌గా మార్చాలని నిర్ణయించి ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సోమవారం అన్ని పుర, నగర పంచాయతీలకు సీడీఎంఏ నుంచి జిల్లా కలెక్టర్ల ద్వారా జిల్లాలోని పురపాలికల కమిషనర్లకు ఉత్తర్వులు అందాయి.

ప్రతిపాదనలు ఇలా : నారాయణపేట డివిజన్ కేంద్రంలోని కొండారెడ్డి పల్లి చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చేందుకు అవసరమైన ప్రతిపాదనలను సోమవారం సాయంత్రం పుర కమిషనర్ సురేష్ సిద్ధం చేశారు. పట్టణానికి కిలోమీటర్ దూరంలో ఉండే కొండారెడ్డి పల్లి చెరువు విస్తీర్ణం, చెరువు అభివృద్ధి, చెరువు పక్కన పార్కు, చెరువుకట్టపై రహదారి, విద్యుత్తు దీపాల అమరిక తదితర అభివృద్ధి పనులకు రూ.2 కోట్ల నిధులు అవసరమని ప్రతిపాదనలను సిద్ధం చేశారు.

జడ్చర్లలో పోచమ్మ ఆలయ చెరువుకు రూ.50 లక్షలు : పాలమూరు జిల్లా కేంద్రం పురపాలికలో ఇది వరకే ఒక మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం ఉండగా జడ్చర్ల నగర పంచాయతీ పరిధిలోని పోచమ్మ ఆలయ చెరువును మిని ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.50 లక్షలతో పుర అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. ఉమ్మడి జిల్లాలోని మిగతా పుర, నగర పంచాయతీల పరిధిలోని చెరువుల అభివృద్ధికి అధికారులు ప్రతిపాదనలను సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు.

పంపిస్తున్నాం.. : పేట పట్టణ పరిధిలోని చెరువును అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలను పంపాలని సీడీఎంఏ నుంచి జిల్లా కలెక్టర్ ద్వారా కార్యాలయానికి లేఖ వచ్చింది. ఆ మేరకు స్థానిక కొండారెడ్డిపల్లి చెరువును మినీ ట్యాంకుబండ్‌గా మార్చేందుకు రూ.2 కోట్ల వ్యయంతో కూడిన ప్రతిపాదనలను తయారు చేసి పంపించాం. పుర పరిధిలో ఒక్కో చెరువును అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని లేఖలో పేర్కొన్నారు.

- సురేష్, కమిషనర్, పేట పురపాలిక

వినాయక మండపం వద్ద అపశ్రుతి
విద్యుదాఘాతంతో బాలుడి మృతి

కోటకొండ(నారాయణపేట గ్రామీణం), న్యూస్‌టుడే : వినాయక మండపం వద్ద ప్రమాదవశాత్తు జరిగిన విద్యుదాఘాతంతో ఓ బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం మేరకు.. మండలంలోని కోటకొండకు చెందిన కృష్ణయ్య కుమారుడు నరేందర్(8) స్థానిక ప్రైవేటు పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నారు. సోమవారం గ్రామంలోని ఒక వీధిలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు విద్యుత్తు సరఫరా అవుతున్న తీగను పట్టుకోవడంతో విద్యుదాఘాతం సంభవించి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబికులు స్థానిక ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చిన్న వయస్సులోనే బాలుడు మృతి చెందడంతో కుటుంబికుల రోదనలు మిన్నంటాయి.

చెవి పోగు కోసం బాలిక చెవి తెంచిన దొంగ

పెబ్బేరు, న్యూస్‌టుడే : బాలిక చెవికున్న బంగారు పోగును దొంగిలించేందుకు చెవిని తెంచిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానిక శ్రీ రాఘవేంద్ర పాఠశాలలో యూకేజీ చదువుతున్న మానస(5) సోమవారం సాయంత్రం పాఠశాలకు వెనక వైపు మూత్ర విసర్జనకు వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తి బాలిక వద్దకు వచ్చి ఒక చెవి పోగు తీసుకొని మరో చెవి పోగు రాకపోవడంతో గట్టిగా లాగి తీసుకొని అక్కడి నుంచి పరారయ్యాడు. గట్టిగా లాగడంతో బాలిక కుడి చెవి తెగింది. వెంటనే బాలిక ఈ విషయం పాఠశాల ఉపాధ్యాయులకు చెప్పగా వెంటనే ఆసుపత్రికి తరలించి తెగిన చెవికి కుట్లు వేయించారు.

పేటలో చోరీ
నాలుగు తులాల బంగారం అపహరణ

నారాయణపేట, న్యూస్‌టుడే : నారాయణపేటలో తాళం వేసిన ఓ ఇంట్లో దొంగలు పడి నాలుగు తులాల బంగారం, రూ. పదివేల నగదును అపహరించారు. ఎస్‌ఐ మధుసూదన్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఊట్కూరు మండలం ఓబ్లాపూర్ గ్రామానికి చెందిన క్షేత్ర సహాయకుడు రాఘవేందర్‌రావు నారాయణపేట హజిఖాన్‌పేటలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నారు. 26న జిల్లా కేంద్రంలో జరిగిన ఓ ఉత్సవానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. 27 అర్ధరాత్రి దాటిన తర్వాత ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పెకిలించి ఉండటంతో ఇంట్లో దొంగలు పడ్డారని గుర్తించాడు. దీనిపై పోలీసులకు సమాచారం అందించగా వారు దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు. సాయంత్రం వేలిముద్రల సేకరణ విభాగం బృందం కూడా చోరీ జరిగిన ఇంటిని పరిశీలించింది. కాగా ఇంట్లో బీరువాలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసులు, మరో తులం నెక్లెస్‌తో పాటు అరతులం చెవికమ్మలు, రూ. పది వేల నగదుతోపాటు చరవాణిని అపహరించుకొని వెళ్లారని బాధితుడు రాఘవేందర్‌రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఇదిలావుండగా ఈ నెల 18న పట్టణంలోని బ్రాహ్మణవాడిలోని మల్లికార్జున్‌గౌడ్ అనే వ్యక్తి ఇంట్లో నాలుగు తులాల బంగారం, రూ. 40 వేల నగదు అపహరణకు గురైన విషయం విదితమే. వరుసగా చోరీలు జరుగుతుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.

జూరాల హైలెవల్ కెనాల్‌కు వరదనీటిని తరలించాలి
తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న దయాకర్‌రెడ్డి.. వేదికపై అఖిలపక్ష నాయకులు

మక్తల్, న్యూస్‌టుడే : ప్రతిపాదిత భీమా, కోయిలసాగర్, కల్వకుర్తికి సరిపడా నీరు ఇచ్చాకే జూరాల హైలెవల్ కెనాల్‌కు వరద నీటిని తీసుకెళ్లాలని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మక్తల్‌లో నీళ్ల కోసం, నిర్వాసితుల కోసం కాంగ్రెస్, తెదేపా, వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నాలో ఆయన మాట్లాడారు. జూరాలలో 318 లెవల్ నీటిని ఉంచి భీమా, కోయిలసాగర్ తదితర ఎత్తిపోతలకు నీరు ఇచ్చాకే జూరాల హైలెవల్ కెనాల్‌కు వరద నీటిని మాత్రమే తరలించాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేపడతామన్నారు. గోదావరి నీరు వాడుకునే అవకాశం ఉన్న నల్గొండ జిల్లాకు 250 కిలోమీటర్ల దూరం నుంచి కృష్ణానీటిని తరలించే డిండి ఎత్తిపోతలను వ్యతిరేకిస్తున్నామన్నారు. పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గుప్తా, డీసీఎంస్ ఛైర్మన్ నిజాంపాషా, జెడ్పీటీసీ వి.శ్రీహరి, తెదేపా నాయకులు చంద్రకాంత్‌గౌడ్, సీపీఎం నాయకులు కొండన్న, న్యూడెమోక్రసీ నాయకులు సలీం, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. పాలమూరు నుంచి కాక పేట, కొడంగల్‌కు భీమాలో అంతర్భాగమైన భూత్పూర్ రిజర్వాయర్ నుంచి ఎత్తిపోతలు చేపట్టాలన్నారు. 70 శాతం పూర్తి అయిన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ పథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మక్తల్, మాగనూరు, నర్వ, క్రిష్ణ, అమరచింత, తెదేపా, కాంగ్రెస్, వామపక్షాలు, ప్రజా సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

బాలిక కంటి నుంచి బయటపడ్డ రాళ్లు



కంట్లో రాళ్లు పడ్డ బాలిక శ్వేత



బాలిక కంట్లో నుంచి బయటకు వచ్చిన రాళ్లు

శ్రీరంగాపురం, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో చదువుతున్న ఓ బాలిక కుడి కంటి నుంచి చిన్న చిన్న రాళ్లు బయటకు వస్తున్నాయి. సోమవారం పదిహేను రాళ్లు బయటకు వచ్చాయి. కొత్తకోటకు చెందిన శ్వేత (13) బాలిక కస్తూర్బాలో ఏడో తరగతి చదువుతోంది. ఇంతకాలం ఆరోగ్యంగా ఉన్న శ్వేత కంటి నుంచి సోమవారం అకస్మాత్తుగా రాళ్లు రావడం మొదలయ్యాయి. సాయంత్రం వరకు 15కు చేరాయని పాఠశాల ప్రత్యేక అధికారి వాణి చెప్పారు. గతేడాది కూడా ఇలాగే రాళ్లు వచ్చాయని.. రాళ్లు వస్తున్నందుకు నీరు కారి నొప్పిగా ఉందని బాలిక తెలిపింది. ఆ బాలికను ఇంటికి పంపించినట్లు పాఠశాల ప్రత్యేక అధికారిణి చెప్పారు.

వీరన్నపేట(మహబూబ్‌నగర్) : కంటి నుంచి చిన్న చిన్న రాళ్లు రావడం సాధారణమేనని మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రి కంటి వైద్యుడు డా. వినోద్‌కుమార్ చెప్పారు. శరీరంలోని మలినాలు చిన్న చిన్న రాళ్లుగా మారి బయటకు వస్తాయని తెలిపారు. రాళ్లను పరిశీలిస్తేగానే ఏమిటనేది చెప్పలేమన్నారు.

రిజర్వేషన్ల పెంపుపై ఉమ్మడిగా ఉద్యమిద్దాం

ధన్వాడ, న్యూస్‌టుడే : పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను పెంచాలని కోరుతూ ఉమ్మడిగా ఉద్యమిద్దామని మాల మహానాడు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ నాయకులకు సూచించారు. సోమవారం మండలంలోని గోటూర్ వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ఇప్పట్లో జరిగే పని కాదని పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా తెలిసిపోయిందని దీనిని ఎమ్మార్పీఎస్ నాయకులు గుర్తించాలని కోరారు. సాధ్యం కాని దానిని పట్టుకొని వేలాడే బదులు దళితులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఉమ్మడిగా ఉద్యమిద్దామని, దీనికి ముందుకు రావాల్సిందిగా ఆయన కోరారు. బహుజనులను రాజ్యాధికారం దిశగా తీసుకెళ్దామన్నారు. వర్గీకరణ పేరుతో రాజకీయ పార్టీలు ఇప్పటికే అన్ని విధాలుగా వాడుకొని కరివేపాకులా వదిలేశారని దీనిని ఇకనైన గుర్తించాలన్నారు. భవిష్యత్తులో వర్గీకరణ పేరుతో దళితులను మోసం చేసేందుకు యత్నించే పార్టీలను బొందపెడుదామని ఇందుకు నాంది పలికేందుకు ఏకమవుదామన్నారు. సమావేశంలో తిరుపతయ్య, వెంకటేష్, వెంకటయ్య, రాజు, కృష్ణయ్య, నరేందర్, కతలయ్య, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో జీవిత ఖైదు

గద్వాల కలెక్టరేట్, న్యూస్‌టుడే : భార్య, కోడలు, ఇద్దరు కుమారులపై కొడవలితో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడిన మహ్మద్ హుస్సేన్(57)కు జీవిత ఖైదు శిక్షను విధిస్తూ గద్వాల మూడో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీనివాస కుమార్ సోమవారం తీర్పు వెల్లడించారని అదనపు పీపీ షఫీవుల్లా తెలిపారు. ఏపీపీ కథనం ప్రకారం.. మానవపాడు మండలం చెన్నిపాడు గ్రామానికి చెందిన మహ్మద్ హుస్సేన్‌కు గతంలో భార్యపై దాడి చేసిన కేసులో 10 ఏళ్ల జైలు శిక్షను కోర్టు విధించింది. జైలులో మంచి ప్రవర్తన కనబరచటంతో ఏడేళ్లకు విడుదల చేశారు. జైలు నుంచి వచ్చిన హుస్సేన్ మద్యానికి బానిసగా మారి భార్యను వేధించేవాడు. విసిగిపోయిన పెద్ద కుమారుడు మౌలాలి 28 మార్చి 2016 రోజు మధ్యాహ్నం తండ్రి మహ్మద్ హుస్సేన్‌ను గదిలో ఉంచి గడియ పెట్టాడు. రాత్రి 8 గంటల ప్రాంతంలో తాను బహిర్భూమికి వెళ్లాలని, తలుపులు తీయాలని చిన్న కుమారుడు చాంద్‌పాషాను హుస్సేన్ కోరాడు. తండ్రి మాటను నమ్మిన చాంద్ తలుపులు తెరిచాడు. తన వద్ద ఉంచుకున్న కొడవలితో పెద్ద కుమారుడు మౌలాలిపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చాడు. ఇంతలో అక్కడే ఉన్న పెద్ద కుమారుడి భార్య దౌలబీ అడ్డుకోడానికి యత్నించగా ఆమెపై కూడా దాడి దిగాడు. హుస్సేన్ భార్య అల్లెమ్మ కోడలిపై దాడిని అడ్డుకోడానికి యత్నించింది. భార్య అల్లెమ్మపై దాడి చేశాడు. చిన్న కుమారుడు చాంద్ తండ్రి దాడిని అడ్డుకోడానికి యత్నించగా అతన్ని గాయపరిచి అక్కడి నుంచి మహ్మద్ హుస్సేన్ పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన వారిని గ్రామస్థులు ఆసుపత్రికి తరలించి, పోలీసులకు సమాచారం అందించారు. భార్య, ఇద్దరు కుమారులు, కోడలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హుసేన్‌పై కేసు నమోదు చేసిన మానవపాడు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. హుస్సేన్‌కు ఎవరు జామీను ఇవ్వకపోవడంతో జైలులోనే ఉన్నాడు. గతంలో జైలు జీవితం గడిపినా హుసేన్‌లో మార్పు రాకపోగా, కుటుంబాన్నే హతమార్చాలని ప్రయత్నించినట్లు నేరం రుజువు కావడంతో జీవితఖైదును విధిస్తూ జడ్జి తీర్పును ఇచ్చారు.

ఉపాధ్యాయుల పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలి
ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి

ఆత్మకూరు : ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించేందుకు చొరవ చూపాలని ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ పరిరక్షణకు బాధ్యత వహిస్తోందని , ఈ క్రమంలో ఏర్పాటు చేసిన గురుకులాల ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తుకు ఎలాంటి నష్టం వాటిల్లబోదని వివరించారు. ఎయిడెడ్, మోడల్ తదితర పాఠశాలల ఉద్యోగులకు సైతం ఈహెచ్ఎస్ పథకం వర్తింపజేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరామని, దీనికి ఆయన సానుకూలత వ్యక్తం చేశారని పేర్కొన్నారు. భాషా పండిట్లు, వ్యాయామ ఉపాధ్యాయులను అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుందన్నారు. 2018 నుంచి కొత్త పీఆర్సీ అమలుకు కమిషన్‌ను ఏర్పాటు చేసి గతంలో ఎప్పుడూ లేని విధంగా కొత్త పీఆర్సీని అమలు చేసే విధంగా చర్యలు తీసుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. సమావేశంలో పీఆర్‌టీయూ నాయకులు సత్యశీలారెడ్డి, వెంకటరెడ్డి, రాఘవేంద్ర, వర్ధటం శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బీచుపల్లయ్య, ఎంఈవో సిద్ధేశ్వర్ పాల్గొన్నారు.

Junior Inter
STUDY PLAN
Physics

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

ప్రతిభ

To get a glamourous score...

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- Concentrate on Universal Formulae like,
  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_v.\Delta T$
  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}$ $Nm^2\ Kg^{-2}$
2) $R = \frac{25}{3}$ $J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$
3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k
4) Stefan's Constant
$\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^0 (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle (Ω)
$= \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula


$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,



★ For an object which is slowing down



★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration

$\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.

★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).


2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

- Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. (10 × 2 = 20 marks)
- Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. (6 × 4 = 24 marks)
- Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. (8 × 2 =16 marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS
English

ప్రతిభ

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**
2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Send your feedback to
pratibhadesk@eenadu.net

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).
(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).
(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).
(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- *Winston Churchill*

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- *Shakespeare*

✪ "The only thing we have to fear is fear itself"
- *Shakespeare*

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- *The Bible*

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- *Shakespeare*

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**

కృష్ణా నికర జలాల కోసమే పాలమూరు-రంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి, న్యూస్‌టుడే : కృష్ణానది నికర జలాల కోసమే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడి అన్నారు. సోమవారం స్థానిక ఓ కల్యాణ మండపంలో జరిగిన తెరాస నియోజకవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కృష్ణానది నుంచి 90 టీఎంసీల నీటిని వాగులు, కుంటలు, చెరువులకు తీసుకున్నామని, 210 టీఎంసీల నికర జలాలు మనహక్కు. కావాల్సి ఉండగా భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టులు నింపినా.. ఇంకా వంద టీఎంసీలు తీసుకోవడంలో భాగంగా ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు తెరాస ప్రభుత్వం దేశంలోనే మొదటిదైన భారీ ప్రాజెక్టును చేపట్టిందన్నారు. తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడి కడుపులో కుట్ర పెట్టుకుని ఇతర పార్టీలతో కలిసి నీళ్లు, నిర్వాసితులంటూ ధర్నా చేయడం సిగ్గుచేటన్నారు. 2004లో పోతిరెడ్డిపాడు నుంచి 56 వేల క్యూసెక్కుల నీటిని వైఎస్సార్ తీసుకుపోతుంటే నష్టం లేదని వ్యాసం రాసిన చిన్నారెడ్డి ఇప్పుడు నీళ్లంటూ ప్రజలను మభ్యపెట్ట జూస్తున్నారని ఆరోపించారు. పాత పునరావాస చట్టం భూసేకరణ కింద భూములు కోల్పోయిన వారికి నష్టం జరుగుతుందని భావించి కొత్తచట్టం కింద గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా నష్టపరిహారం ఇచ్చామని, దాన్ని ఆపేందుకు రైతులను ఎగదోశారని దుయ్యబట్టారు. శ్రీశైలం నిర్వాసితులను పట్టించుకోకుండా కారణభూతులయ్యారో వారే ఇప్పుడు సమస్యను పరిష్కరించాలని ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులు బాగుంటే లోకమంతా బాగుంటుందని నమ్మే వ్యక్తి కేసీఆర్ అని, అందుకే సాగునీటి ప్రాజెక్టులను చేపడుతున్నారని వివరించారు. పెట్టుబడి అర్హులైన రైతులందరికీ అందాలన్న లక్ష్యంతో సెప్టెంబరు 15 నుంచి డిసెంబరు 31 వరకు రెవెన్యూ దస్త్రాల సవరణ కార్యక్రమాన్ని తీసుకున్నామని, పూర్తికాగానే పెట్టుబడి రాయితీ అందిస్తామన్నారు. పురపాలక సంఘం అధ్యక్షుడు రమేష్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఎంపీపీలు శంకర్‌నాయక్, కృష్ణానాయక్, పురుషోత్తంరెడ్డి, కౌన్సిలర్లు వనపర్తి, పెబ్బేరు మార్కెట్ ఛైర్మన్లు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కా అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఫూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణ ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

మా — ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఓకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని — ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: బిల్లా, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

HBO — ఉదయం: 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

కొర్రమీను, బొమ్మె చేపల పెంపకం

కొర్రమీను, బొమ్మె చేపల పెంపకంలో తీసుకోవల్సిన జాగ్రత్తలను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త కె.వీరాంజనేయులు సూచించారు. వీటిని గాలి పీల్చే చేపలు అంటారు. ఇవి అనుబంధ శ్వాసాంగాలతో గాలిని పీల్చుతుంటాయి. అందువల్ల నీటి బయట కూడా చాలా సమయం బతుకగలుగుతాయి. ఇవి మాంసాహార చేపలు. వీటిలో కొవ్వు, ముళ్ళు చాలా తక్కువ. మాంసకృత్తులు, ఇనుము, అయోడిన్, విటమిన్లు ఎ,డి,ఇ,కె తోపాటు ముఖ్యమైన అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ అసలు ఉండదు.

ఆహారపు అలవాట్లు: ఇవి బతికి ఉన్న జీవులను ఆహారంగా తీసుకోవడానికి ఇష్టపడతాయి. అనుబంధ ఆహారం కూడా వీటికి అలవాటు చేయవచ్చు. పిల్ల దశలో ఎక్కువగా జంతు సంబంధ ప్లవకాలను, లార్వాలను తింటాయి. ఫింగర్‌లింగ్ దశ, పూర్తిగా పెరిగిన చేపలు చిరుకప్పలను, చిన్న చిన్న చేపలను ఆహారంగా తీసుకుంటాయి. ఆహారాన్ని వేటాడి పట్టుకుని తినడం వీటికి ఇష్టం.


కొర్రమీను చేపలు

ప్రత్యుత్పత్తి: కొర్రమీను చేపలు జూన్-ఆగస్టు, నవంబర్-డిసెంబర్ మాసాల్లో సంతానోత్పత్తి జరుపుతాయి. ఇవి నీటిలో కలుపు మొక్కల మధ్య గుడ్లు పెడతాయి. గుడ్లు పెట్టడం, పిల్లల పరిరక్షణను ఆడ, మగ చేపలు కలిసి చేపడతాయి. గుడ్లు 1.2-1.5 మి.మీ. పరిమాణంలో పసుపు రంగులో ఉంటాయి. 24-35 గంటల్లో గుడ్ల నుండి పూర్తిగా ఎదగని చేప పిల్లలు వస్తాయి. గుడ్డు నుండి బయటికి వచ్చిన తొలిరోజు చేపపిల్ల 3.0-4.5 మి.మీ. పొడవు ఉంటుంది. 10 రోజుల్లో నారింజ రంగులోకి మారుతుంది. తరువాత శరీరం నలుపు, బూడిద వర్ణంలోకి మారుతుంది.

పెంపకం: కొర్రమీను చేపలను మోనోకల్చర్ (ఒకే జాతికి చెందిన చేపల పెంపకం) పద్ధతిలో పెంచుతారు. ఇవి అన్ని రకాల మంచినీటి కుంటల్లో పెరుగుతాయి. తక్కువ ఆక్సిజన్, తక్కువ లోతు ఉన్న నీటిలో కూడా వీటిని పెంచవచ్చు. నీరు పారే కాలువలు, పెద్ద జలాశయాల్లో కేజ్ చట్రాలను అమర్చి ఈ చేపలను విజయవంతంగా పెంచవచ్చు, చెరువులోని నీటిని తీసివేసి మళ్లీ చెరువును నింపే వసతి ఉన్నప్పుడు.. ఎక్కువ సాంద్రతలో చేప పిల్లలను వేసి అధికోత్పత్తి పొందవచ్చు, వేసిన చేప పిల్లల సంఖ్య, సరైన ఆహారం, నుంచి యాజమాన్య పద్ధతులను బట్టి ఉత్పత్తి ఉంటుంది. ఇవి సగటున 60-70 సెంటిమీటర్ల పొడవులో కనబడతాయి. సాధారణంగా 9 నెలల్లో 300-500 గ్రా., 11 నెలల్లో 500-800 గ్రా. తూకం పెరుగుతాయి. ఈ సైజు చేపలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది.

– న్యూస్‌టుడే, త్రిపురారం

పశుపోషణలో ఇప్పుడు చేపట్టాల్సిన చర్యలు

వర్షాకాలం పశుగ్రాసాలకు అనుకూలంగా ఉంటుంది. వర్షాధారంగా అలసంద, పిల్లిపెసర వంటి పశుగ్రాసాల్ని మిశ్రమపంటగా సాగు చేసుకోవటం ద్వారా సత్ఫలితాలు ఉంటాయని సంగారెడ్డి పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రామారావు రాథోడ్ తెలిపారు. అధిక విస్తీర్ణంలో పశుగ్రాసాల్ని సాగు చేసుకుని వేసవి కాలానికి సైలేజి రూపంలో నిల్వచేసి భద్రపరుచుకోవాలన్నారు. ప్రస్తుతం పశుపోషణలో ఆచరించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు.

★ వర్షాకాలంలో నీరు, మేత పరిసరాలు, వాతావరణం కలుషితమవటం, పశువులు ఈదురగాలులు, వర్షపు జల్లులకు గురికావటం, కొట్టాల్లో రొచ్చు, చెత్తాచెదారం చేరటం, నత్తలుండే ప్రదేశాల్లో మేపడం, జోరీగలు, గోమార్లు, దోమల సంఖ్య పెరగటం, వ్యాధిగ్రస్త పశువుల కళేబరాలను ఆరుబయట పడేయటం వల్ల పశువులకు గొంతువాపు, జబ్బవాపు, గాలికుంటు, దొమ్మ తదితర అంటువ్యాధులు, జీర్ణాశయపు జలగవ్యాధి, కుందేటివెర్రి, థైలేరియాసిస్ వంటి వ్యాధులు కూడా సోకుతాయి. వ్యాధుల నివారణకు శుచి-శుభ్రత పాటించాలి. నీరు, మేత కలుషితం కాకుండా చూడాలి. క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలి. పశువుల్ని దూర ప్రాంతాలకు తరలించకూడదు.

★ దోమలు, పేలు, మిన్నల్లులు వంటి బాహ్య పరాన్నజీవుల నిర్మూలనకు మందులు పిచికారీ చేస్తుండాలి. తడిసిన, కుళ్ళిన గడ్డిని పశువులకు మేపకూడదు. తప్పని పరిస్థితుల్లో ఎండబెట్టి మేపాలి. దాణా, పశుగ్రాసాలు తడిసి బూజు చేరకుండా జాగ్రత్తగా భద్రపరచాలి.

★ పశువుల నీటి తొట్టిల్లో అయోడోఫర్, మెడిక్లోర్ వంటి మందుల్ని కలుపాలి. మరుగు నీరు వెంటనే పోయేలా చూడాలి.

★ ఉరుములు, మెరుపులు, వర్షపు జల్లుల సమయంలో పశువులను బయటకు వదలకూడదు.

★ వర్షాకాలంలో పాకల్లో తేమఎక్కువగా ఉంటే పుట్‌రాట్‌వంటి గిట్టల సమస్యలు ముఖ్యంగా సంకరజాతి ఆవుల్లో ఉత్పన్నమవుతాయి. కాబట్టి పాకల్లో నేలను పొడిగా ఉంచాలి. పుట్‌రాట్ చికిత్సకు మందులు వాడాలి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

వేతనాలు అందడం లేదు..

- రూ.3 కోట్ల మేర బకాయిలు
- నీటి సరఫరా చేసే కార్మికుల కష్టాలు
- ఉమ్మడి జిల్లాలో 15 పథకాల నుంచి నీటి సరఫరా



మక్తల్‌లోని సత్యసాయి నీటి సరఫరా కార్యాలయం

ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో తాగునీటిని సరఫరా చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పలు తాగునీటి సరఫరా పథకాల్లో పని చేస్తున్న కార్మికులకు కష్టాలు తప్పడం లేదు. వారికి ప్రతి నెలా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం సకాలంలో వేతన బకాయిలను విడుదల చేయడం లేదు. దీంతో కొన్ని పథకాల్లో 5 నెలలు, మరికొన్ని పథకాల్లో 7 నెలలు, మరి కొన్ని పథకాల్లో పని చేస్తున్న తాగునీటి సరఫరా కార్మికులకు 10 నెలల నుంచి వేతనాలు అందడం లేదు. ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న కార్మికులకు వేతన బకాయిలు రూ.3 కోట్ల వరకు రావాల్సి ఉంది. ప్రతి తాగునీటి పథకంలో వాచ్‌మెన్లు, ఆపరేటర్లు, లైన్‌మెన్లు, హెల్పర్లు పని చేస్తున్నారు. పదేళ్ల నుంచి వారు వివిధ తాగునీటి సరఫరా పథకాలలో పని చేస్తున్నారు. వీరి వేతనం నెలకు రూ.6 వేల నుంచి రూ.8,500 వరకు ఉంది. 15 తాగునీటి సరఫరా పథకాలలో 393 మంది కార్మికులు పని చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల పరిధిలో ఉన్న 393 గ్రామాలలోని 6.10 లక్షల మంది ప్రజలకు వారు తాగునీటిని అందిస్తున్నారు.

న్యూస్‌టుడే, పాలమూరు

ఉమ్మడి జిల్లాలో 15 తాగునీటి పథకాలు ఉన్నాయి. వాటి ద్వారా ప్రజలకు తాగునీటిని అందిస్తున్నారు. సత్యసాయి తాగునీటి పథకం, అచ్చంపేట తాగునీటి పథకం, దేవరకద్ర తాగునీటి పథకం, శ్రీరంగాపూర్ తాగునీటి పథకం, మహబూబ్‌నగర్ పురపాలక తాగునీటి పథకం (రామన్‌పాడు), నాగర్‌దొడ్డి, అలంపూర్, కలుగోట్ల, మద్దూర్, రాజోలి, బీచుపల్లి, బుక్కాపురం, కోయిలసాగర్, కాగ్నా, జడ్చర్ల తదితర తాగునీటి సరఫరా పథకాలు కొనసాగుతున్నాయి. వీటి ద్వారా నిత్యం ప్రజలకు తాగునీటిని అందిస్తున్నారు. ఇందులో అచ్చంపేట తాగునీటి సరఫరా పథకం కింద 110 గ్రామాలకు తాగునీటిని అందిస్తున్నారు. ఈ పథకంలో 90 మంది కార్మికులు పని చేయడం లేదు. వీరికి గత 10 నెలల నుంచి వేతనాలు రావడం లేదు. తరవాత సత్యసాయి తాగునీటి పథకం ద్వారా 70 గ్రామాలకు తాగునీటిని అందిస్తున్నారు. ఇందులో 100 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరికి గత 5 నెలల నుంచి వేతనాలు అందడం లేదు. ఇలా ప్రతి పథకంలో కూడా పని చేస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు అందని పరిస్థితి నెలకొంది.



పదేళ్ల నుంచి పని చేస్తున్నాం.. : తాగునీటి పథకాలలో పదేళ్ల నుంచి పని చేస్తున్నాం. అయినా మా సమస్యలను పరిష్కరించడంపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదు. తక్కువ వేతనంపై ఆధారపడి పని చేస్తున్నాం. ఇప్పుడు ప్రతి నెల వేతనాలు విడుదల చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. 2016 నవంబర్ నెల వరకు వేతనాలు ఇచ్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మా వేతనాలను మంజూరు చేయలేదు.

- బుగ్గయ్య, అచ్చంపేట తాగునీటి పథకం కార్మికుడు

ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి.. : తాగునీటి పథకాల్లో పని చేస్తున్న మాకు ఎలాంటి సౌకర్యాలు లేవు. పథకంలో పని చేస్తున్నప్పుడు ప్రమాదాలు జరిగినా ఎలాంటి సాయం అందడం లేదు. మాకు ఆరోగ్య కార్డులు ఇవ్వాలి. ఇప్పటికైనా మా ఉద్యోగాలను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలి.



- నర్సింహారెడ్డి, సత్యసాయి తాగునీటి కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



నీటిని నిల్వ చేసే రామన్‌పాడు మంచినీటి సరఫరా పథకం

ప్రతి నెలా రూ.30 లక్షల వేతనాలు : తాగునీటి పథకాల్లో పని చేస్తున్న కార్మికుల వేతనాలను చెల్లించడానికి ప్రతి నెలా రూ.30 లక్షలు అవసరం. ప్రభుత్వం గతంలో క్రమం తప్పకుండా నిధులను విడుదల చేసేది. కాని ఇప్పుడు వాటిని సక్రమంగా విడుదల చేయడం లేదు. వాస్తవంగా కార్మికులకు చెల్లించాల్సిన వేతనాల్లో స్థానిక సంస్థల నుంచి 40 శాతం నిధులు, ప్రభుత్వం నుంచి 60 శాతం నిధులు రావాల్సి ఉంది. కాని ఇటు స్థానిక సంస్థలు, అటు వైపు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేయడంలో ఆసక్తి చూపడం లేదు.

ప్రతి నెలా రాని వేతనాలు : జిల్లావ్యాప్తంగా పని చేస్తున్న తాగునీటి పథకాల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి ప్రతి నెల మొదటి వారంలోనే వేతనాలు ఇవ్వాలి. కాని వేతనాలు ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు ఇస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. అంతేకాదు కార్మికులకు తగిన ఉద్యోగ భద్రత లేదు. తెలంగాణ వాటర్ గ్రిడ్ పథకం జిల్లాలో పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది నుంచి నీటి సరఫరా మొత్తం తెలంగాణ వాటర్ గ్రిడ్ నుంచి అవుతుంది. దీంతో ఈ పథకాలలో పని చేస్తున్న కార్మికుల్లో ఆందోళన మొదలైంది. ఆ పథకం వచ్చిన తరవాత తమను ఉద్యోగాల నుంచి తొలగిస్తారేమోనని ఆవేదనగా ఉన్న వారు ప్రతి నెలా తమ వేతనాలను సక్రమంగా వచ్చేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



మిషన్ భగీరథ నిర్వహణకు మమ్మల్ని తీసుకోవాలి : మిషన్ భగీరథ నిర్వహణకు మాకే అవకాశం కల్పించాలి. పదేళ్ల నుంచి నీటి సరఫరా చేసే ప్రభుత్వ పథకాలలోనే పని చేస్తున్నాం. మా వేతనాలను పెంచి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా సదుపాయాలు ఇవ్వాలి.

- సత్యనారాయణ, అచ్చంపేట తాగునీటి సరఫరా కార్మిక సంఘం అధ్యక్షుడు

వేతనాల విడుదలకు కృషి : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ తాగునీటి సరఫరా పథకాల్లో పని చేస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు అందని మాట వాస్తవమే. వారి వేతనాలను విడుదల చేయడానికి తగిన చర్యలు తీసుకుంటాం. తెలంగాణ వాటర్ గ్రిడ్ పథకంలో కూడా వారినే తీసుకునేలా ప్రభుత్వంతో మాట్లాడుతా. వారి పదేళ్ల అనుభవం పథకం నిర్వహణకు బాగా ఉపయోగపడుతుంది.



- జగన్‌మోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ

నీళ్లు ఇవ్వకపోతే సీట్లు గెలవలేరు



మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి, చిత్రంలో ఆచార్య హరగోపాల్, వివిధ పార్టీల, సంఘాల నాయకులు

- ప్రజాప్రతినిధుల లేఖలనే సీఎం పట్టించుకోకపోతే పదవుల్లో ఎందుకు ?
- ఐకాస ధర్నాలో కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్ జిల్లాకు న్యాయంగా దక్కాల్సిన నీటి వాటా దక్కకపోతే వచ్చే ఎన్నికల్లో జిల్లాలో ఒక్క సీటు కూడా తెరాస గెలవదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాజకీయ ఐకాస ఆధ్వర్యంలో సాగు నీరు-నిర్వాసితుల సమస్యలపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల నుంచి వస్తున్న డిమాండ్లను సైతం కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నల్గొండ జిల్లాకు డిండి ద్వారా నీరు ఇవ్వొద్దని జిల్లాకు చెందిన తెరాస మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లేఖలు ఇస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టించుకోలేదని అన్నారు. లేఖను పట్టించుకోనప్పుడు ప్రజాప్రతినిధులు ఎందుకు పదవుల్లో కొనసాగుతున్నారని ప్రశ్నించారు. నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు అమలు చేయాల్సిన చోట ప్రభుత్వం అనవసర నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. కలెక్టరేట్‌లు, ఎస్పీ కార్యాలయాలు, సెక్రటేరియట్‌ల తరలింపు వంటి నిర్ణయాలు సరికాదని చెప్పారు.

● గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ మాట్లాడుతూ.. గుత్తేదారుల కోసం ప్రాజెక్టుల ఆకృతుల్లో మార్పులు చేస్తున్నారని అన్నారు. జిల్లాకు చెందిన తెరాస ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అడగకుండా ప్రతిపక్ష పార్టీలపై ఎదురు దాడికి దిగుతున్నారని అన్నారు. జిల్లాకు సాగునీటి విషయంలో జరుగుతున్న అన్యాయంపై పెద్ద ఉద్యమం చేసి ప్రభుత్వం దిగి వచ్చే విధంగా చేస్తామని చెప్పారు. అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో తెరాస ప్రజాప్రతినిధులు గెలవకుండా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

● పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు ఆచార్య హరగోపాల్ మాట్లాడుతూ.. ఇక్కడ పదివేల ఎకరాల భూమిని ముంచి డిండి ద్వారా నల్గొండ జిల్లాకు నీటిని తీసుకెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు. నాగర్జునసాగర్, గోదావరి నుంచి నల్గొండకు నీరు తీసుకునేందుకు అవకాశం ఉందని చెప్పారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి చెబితే ఎదురు దాడికి దిగుతుందే తప్ప సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవడం లేదని అన్నారు. మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల ప్రజల మధ్య చిచ్చు పెట్టే విధంగా ప్రభుత్వం యత్నిస్తుందని మండిపడ్డారు.

● మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లాకు నష్టం చేసే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. దీనిని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు కలిసి వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్ రైతులు సాగునీరు లేక వలస వెళ్తున్నా.. పంట చేతి కిరాక ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని అన్నారు. తెదేపా నేత వెంకటేశ్ మాట్లాడుతూ.. తెరాస ప్రభుత్వం ప్రజల, రైతుల సంక్షేమం గురించి అసలు పట్టించుకోవడం లేదని అన్నారు. అనంతరం కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల సంఘాల నాయకులు రామకృష్ణ, కృష్ణ, చిన్నా, అంబదాస్, లక్ష్మణ్, ఖలీల్, హనీఫ్‌అహ్మద్, బాబుల్‌రెడ్డి, వామన్‌కుమార్, నర్సింహులు, వెంకట్, నర్సింహ, సాయిబాబా, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఉంటే ఆధారాలు బయటపెట్టాలి

తెరాస లోక్‌సభాపక్ష నేత జితేందర్‌రెడ్డి



తెరాస సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్న ఎంపీ జితేందర్‌రెడ్డి

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అవినీతి జరిగి ఉంటే ఆధారాలు బయటపెట్టాలని తెరాస లోక్‌సభాపక్ష నేత జితేందర్‌రెడ్డి అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు అనవసరంగా తప్పుడు ఆరోపణలు చేయొద్దని కోరారు. సోమవారం ఆయన మహబూబ్‌నగర్‌లోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయ వైరాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోపణలు చేయడమే కాకుండా న్యాయస్థానాలకు వెళ్లి స్టే ఉత్తర్వులు తీసుకురావడం సరికాదని అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల తీరు కారణంగా ప్రాజెక్టు పనులు అలస్యంగా జరుగుతున్నాయని చెప్పారు. నల్గొండ జిల్లాకు నీరు ఇవ్వవద్దని తాము ఎప్పుడు చెప్పలేదని, నార్లాపూర్ వద్ద నుంచి కాకుండా ఇతర ప్రాంతం నుంచి నీరు తీసుకెళ్లాలని మాత్రమే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ ఇచ్చామన్నారు. గతంలో జిల్లాలో లక్ష ఎకరాల ఆయకట్టు ఉంటే, ప్రస్తుతం నాలుగున్నర లక్షల ఎకరాలు సాగు అవుతోందని అన్నారు. గతంలో ఏడు టీఎంసీల నీరు వస్తుంటే ప్రస్తుతం 40 టీఎంసీలు అయ్యాయని చెప్పారు. రానున్న రోజుల్లో జిల్లాకు రావాల్సిన 70 టీఎంసీలను పూర్తి స్థాయిలో తీసుకువస్తామని అన్నారు. నల్గొండకు నీరు తీసుకెళ్లినంత మాత్రాన జిల్లాకు అన్యాయం జరుగదని, న్యాయంగా జిల్లాకు రావాల్సిన నీరు వస్తుందని చెప్పారు. మూడు సంవత్సరాల్లో తెలంగాణలో గతంలో ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి చేశామన్నారు. కేంద్రం విడుదల చేసిన ఆర్థికాభివృద్ధి నివేదికలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని చెప్పారు. తెరాస జిల్లా అధ్యక్షుడు శివకుమార్, నాయకులు బెక్కం జనార్ధన్, కిశోర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ఇంతియాజ్‌ఇసాక్, తఖీహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులందరికీ న్యాయం జరగాలి

ఎమ్మెల్యే డీకే అరుణ డిమాండ్ ● అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీకే అరుణ


గద్వాల న్యూటౌన్, న్యూస్‌టుడే : ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలోని నాలుగు ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే డీకే అరుణ మండిపడ్డారు. సోమవారం స్థానిక పాత బస్టాండులో నీళ్లు, నిర్వాసితుల కోసం చేపట్టిన అఖిలపక్ష ధర్నాలో ఆమె పాల్గొని మాట్లాడారు. 2013 భూసేకరణ చట్ట ప్రకారం నిర్వాసితులకు చెల్లింపులు జరగాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు కాకుండా గుత్తేదారులకు లబ్ధి కలిగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవటం సిగ్గుచేటన్నారు. వెంటనే పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. గట్టు ఎత్తిపోతల పథకానికి డీపీఆర్‌ను పూర్తిచేసి పనులు ప్రారంభించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కుర్చీ వేసుకొని ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెప్పి మూడేళ్లు గడిచినా ఆ ఊసే ఎత్తలేదన్నారు. ఆలూరులోకి నీరు చేరి సంవత్సరం గడిచినా ఆలూర్ పునరావాస కేంద్రంలో సరైన సౌకర్యాలు కల్పించకుండా రాత్రికి రాత్రే గ్రామాన్ని ఖాళీ చేయించారన్నారు. ప్రచారం కోసమే అధికార పార్టీ స్థానిక నాయకులు ఆరాటపడుతున్నారని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కల్వకుర్తి, జూరాల నుంచి నీటిని తీసుకెళ్లి 2 విడతలుగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఉత్తర, దక్షిణ తెలంగాణ గొడవలు సృష్టిస్తోందన్నారు. జూరాలకు నీరు వస్తే ఇక్కడి ప్రజలకు వదలకుండా కోయిల్‌సాగర్‌కు తరలించి ఉమ్మడి జిల్లాలోని రైతుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలకు ఎవరు ఏం చేస్తున్నారో తెలుసని, ప్రాజెక్టుల డిజైన్‌లో మార్పులు చేసి రూ. కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. రైతుల పక్షాన కాంగ్రెస్‌తోపాటు మిగతా అన్ని పార్టీలు పోరాడుతాయన్నారు. అఖిలపక్షాల ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని మెడలు వంచైనా రైతులకు న్యాయం చేస్తామన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో పురచైర్‌పర్సన్ కృష్ణవేణి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండల పద్మావతి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంజిపేట రాములు, బీఎంపీ రాష్ట్ర అధ్యక్షుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, వైకాపా జిల్లా అధ్యక్షుడు అతికూర్ రహమాన్, ఎంఐఎం నేత మున్నాబాష, ప్రజాసంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.



అఖిలపక్ష ధర్నాకు హాజరైన జనం

పాలిటెక్నిక్ విద్యార్థిని బలవన్మరణం

మెదక్ జిల్లా, న్యూస్‌టుడే : అగ్రికల్చర్ ఇంజినీరింగ్ డిప్లొమా(బీఎస్సీ) విద్యార్థిని వసతి గృహంలో ఫ్యానుకు చున్నీతో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన మెదక్ జిల్లా తుర్కలఖానాపూర్ గ్రామ శివారులోని రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో చోటుచేసుకుంది. జిన్నారం సీఐ శ్యామల వెంకటేశ్, స్థానిక ఎస్ఐ రాజేష్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తికి చెందిన కమ్మరి రాజశేఖర్, అరవింద దంపతులకు కూతురు సహస్ర(17), కుమారుడు సాత్విక్ రోషన్(13) ఉన్నారు. 2016లో అగ్రికల్చర్ ఇంజినీరింగ్ డిప్లొమాలో చేరిన సహస్ర ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం చదువుతోంది. కళాశాలకు చెందిన వసతి గృహంలో ఉంటూ చదువుకుంటోంది. గదిలో 8 మంది స్నేహితులతో కలిసి ఉంటోంది. ఆదివారం రాత్రి సహస్ర తాను ఉంటున్న గదిలోని సీలింగ్ ఫ్యానుకు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. అర్ధరాత్రి తోటి స్నేహితులు నిద్ర లేచేసరికి సహస్ర మృతదేహం ఫ్యానుకు వేలాడుతూ కనిపించడంతో భయభ్రాంతులకు గురై వెంటనే యాజమాన్యానికి సమాచారం అందించారు. సహస్ర చనిపోయిన విషయాన్ని యాజమాన్యం సోమవారం కల్వకుర్తిలో ఉంటున్న తల్లిదండ్రులకు చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతురాలు రాసినట్లు భావిస్తున్న ఒక లేఖను స్వాధీనం చేసుకున్న పోలీసులు లేఖలోని అక్షరాలు, సహస్ర పుస్తకాల్లోని చేతి రాతను పరిశీలిస్తున్నారు. ఘటనా స్థలంలో పంచనామా నిర్వహించిన పోలీసులు మృతదేహాన్ని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతురాలి తండ్రి రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. కూతురు మరణానికి కళాశాల యాజమాన్యమే కారణమని సహస్ర తల్లిదండ్రులు రాజశేఖర్, అరవింద ఆరోపించారు.



సహస్ర రాసినట్లు భావిస్తున్న లేఖ



సహస్ర మృతదేహం

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి

జిల్లా కలెక్టర రజత్‌కుమార్ సైనీ



ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ

గద్వాల కలెక్టరేట్, న్యూస్‌టుడే : తమ సమస్యలను ఫిర్యాదులను పరిష్కరిస్తారని ఆశించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దని జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ అన్నారు. సమస్యలను త్వరితగతిన పూర్తిచేయటానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖల వారీగా తమకు వచ్చిన ఫిర్యాదులు, వినతులను అత్యవసరం, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల సమస్యలుగా వర్గీకరించి ప్రాధాన్య క్రమంలో తీసుకొని వెంటనే పరిష్కరించాలన్నారు. నిధుల మంజూరుతో కూడిన వాటికి అవసరమైన నివేదికలను పంపాలన్నారు. సంక్షేమ పథకాలు అందడంలో పొరపాట్లు జరిగితే పరిష్కరించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మొత్తం 54 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఎక్కువగా భూ సమస్యలు, మండల స్థాయిలో పరిష్కారం కానివే ఉన్నాయి. పింఛన్లు అందకపోవడం, గ్రామాల్లో సమస్యలపైనా వినతులు వచ్చాయి.

త్వరితగతిన పరిష్కరించాలి



ఫిర్యాదులను పరిశీలిస్తున్న ఎస్పీ విజయ్‌కుమార్

గద్వాల న్యూటౌన్, న్యూస్‌టుడే : జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ విజయ్‌కుమార్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయానికి 18 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గట్టు మండల కేంద్రానికి చెందిన రీనా బేగం తన భర్త ముజాహిద్ ఏ పనీ చేయకుండా తాగి వచ్చి డబ్బులు ఇవ్వమని వేధిస్తున్నాడని, లేదంటే చంపుతానని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. మల్దకల్ మండలం మద్దెలబండతండాకు చెందిన రాములునాయక్ అదే గ్రామానికి చెందిన తన అల్లుడు, అతని తండ్రి రాత్రి ఇంటిమీదకు వచ్చి దాడి చేశారని, చంపుతామని బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. సమస్యలను పరిష్కరించాలని డీఎస్పీ, సీఐ, ఎస్ఐలను ఎస్పీ ఆదేశించారు. సివిల్ ఫిర్యాదులను సివిల్ కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

జూరాలకు స్థిరంగా వరద ప్రవాహం

ధరూర్, న్యూస్‌టుడే : జూరాల జలాశయానికి వస్తున్న వరద నీటి ప్రవాహం స్వల్పంగా పెరిగి స్థిరంగా కొనసాగుతోంది. వరద నీటి ప్రవాహం ఆదివారం ఉదయానికి 2,210 క్యూసెక్కుల వరకు ఉంది. జూరాల అధికారుల సమాచారం మేరకు.. జలాశయంలోకి సోమవారం ఉదయం నుంచి 2,574 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. జలాశయం నుంచి కుడి, ఎడమ కాల్వల కింద ఆయకట్టు కోసం 2,025 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జలాశయంలో నీటి నిల్వ కూడా 5.98 టీఎంసీల నుంచి 6.034 టీఎంసీలకు పెరిగింది. అటు ఆల్మట్టి జలాశయానికి కూడా వరద నీటి రాక పెరిగింది. జలాశయంలోకి 2,0792 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. జలాశయం నుంచి 11,023 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు నారాయణ్‌పూర్ జలాశయంలోకి 9,68 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. పంట కాల్వలకు 10,217 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆల్మట్టిలో 123.67, నారాయణ్‌పూర్‌లో 33.51 టీఎంసీల నిల్వ ఉంది.

రైల్వేలను ప్రయివేటీకరిస్తే పెద్దఎత్తున ఉద్యమం

గద్వాల పట్టణం, న్యూస్‌టుడే : రైల్వేలను ప్రయివేటీకరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అలా చేస్తే రైల్వే ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమం చేయాల్సి వస్తుందని దక్షిణ మధ్యరైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు అన్నారు. సోమవారం గద్వాల రైల్వేస్టేషన్ వద్ద జరిగిన డివిజనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే కార్మిక సంఘాల్లో మూడింటికి పార్టీలు నేతృత్వం వహిస్తుండగా, మజ్దూర్ యూనియన్ మాత్రం స్వతంత్రంగా ఉందన్నారు. కార్మికులందరి సమస్యల పరిష్కారమే యూనియన్ లక్ష్యమని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థలకు ఆర్థికంగా చేయూత ఇస్తున్న ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమానికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడంలేదని విమర్శించారు. కార్మికుల కనీస వేతనాలు రూ. 18వేలు ఇవ్వాలని కోరితే రూ.9వేలకు పరిమితం చేయడం సరికాదన్నారు. సమావేశంలో సహాయ ప్రధాన కార్యదర్శి ఉదయ్‌భాస్కర్, ఏఐఆర్ఎఫ్ జోనల్ కార్యదర్శి యుగంధర్, డివిజన్ అధ్యక్షుడు రవీందర్ రాజు, కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి కృష్ణ, గద్వాల శాఖ కార్యదర్శి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంఘం నేత శంకర్‌రావు